# మెట్రో ఈవినింగ్స్

ఎడిటర్ : దేవరకొండ కాళిదాస్

రూ.6/-

Estd : 1998, RNI No.68319/98


గోల్కొండ TV

హైదరాబాద్,శుక్రవారం,
ఏప్రిల్ 17, 2026
పేజీలు : 8+4
సంపుటి: 28,సంచిక:268

Published from Hyderabad http://epaper.metroevenings.com Metro Evenings Telugu Daily

శుక్రవారం, తేది:17-04-2026 శ్రీ పరాభవ నామ సంవత్సరం,చైత్ర మాసం,ఉత్తరాయణం-వసంత రుతువు,బహుళ పక్షం,అమావాస్య,రేవతి,వర్జ్యం,లేదు.


## ఢిల్లీ ఎయిర్ పోర్టులో రెండు విమానాలు ఢీ



ఢిల్లీ (మెట్రోన్యూస్): దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం సాయంత్రం పెను ప్రమాదం తృటిలో తప్పింది. ట్యాక్సీ వేపై ఆకాశ ఎయిర్, స్పైస్‌జెట్‌కు చెందిన రెండు విమానాలు ఒకదానికొకటి స్వల్పంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ప్రయాణికులు, సిబ్బంది సురక్షితంగా బయటపడటంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# దేశంలో చారిత్రాత్మక దినం



## మహిళా రిజర్వేషన్లు అడ్డుకోవద్దు
## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు
## పార్లమెంట్‌లో ప్రధాని మోదీ

ఢిల్లీ,(మెట్రో న్యూస్): పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు దేశ చరిత్రలో ఒక కీలక ఘట్టమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని అన్నారు. గురువారం నాడు పార్లమెంట్‌లో 3 బిల్లులను ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగించారు. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో ప్రతిపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు అని పేర్కొన్నారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుందన్నారు. నిచట్టసభలలో మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్లు మనం వారికి ఇస్తున్న కానుక కాదు.. అది వారి హక్కు అని ప్రధాని తెలిపారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇప్పటికైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయనివ్వండి... ముున్ముందు ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని అభిప్రాయపడ్డారు. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా తమకు లేదు. దక్షిణాది రా(ష్టాలకు, చిన్న రా(ష్టాలకు ఎలాంటి అన్యాయం జరగదు. అసలు ఏ ప్రాంతానికి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు, మహిళా రిజర్వేషన్ బిల్లుపై తనకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. తన స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దని మోదీ విపలను ఉద్దేశిస్తూ వ్యాఖ్యలు చేశారు.



## బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై
# మండిపడ్డ మంత్రులు

హైదరాబాద్ (మెట్రోన్యూస్): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోలుస్తూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెను దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ తేజస్వి సూర్యపై నిప్పులు చెరిగారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు అత్యంత అజ్ఞానంతో కూడుకున్నవని, అవి ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని పొన్నం పేర్కొన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని, రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్ని అవమానించినందుకు ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ డీఎన్ఏ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ వ్యాఖ్యలను ఖండించాలని పొన్నం పిలుపునిచ్చారు. రాష్ట్ర గౌరవాన్ని కించపరిస్తే తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు మౌనంగా ఉంటున్నారు? అని ఆయన నిలదీశారు. తెలంగాణ ఏర్పాటు అనేది దశాబ్దాల పోరాటమని, వేలాది మంది త్యాగాల ఫలితమని, దానిని విద్వేషపూరిత విభజనతో పోల్చడం రాజ్యాంగాన్ని కించపరచడమేనని మండిపడ్డారు.

## తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ విషం:కేటీఆర్

హైదరాబాద్ (మెట్రో న్యూస్): పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకారపూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదేపదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమరవీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని ఆయన మండిపడ్డారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు.నినిస్సయంగా ప్రధానమంత్రి మోడీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటు కుంటున్నారన్నారు.



గురువారం నాడు రాజ్యసభ ఎంపీగా ప్రమాణం చేసిన ఎంపీ వేం నరేందర్ రెడ్డిని పార్లమెంట్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో శాలువాతో సన్మానించిన మంత్రి సీతక్క. చిత్రంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు

## రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

ఢిల్లీ (మెట్రోన్యూస్): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేం నరేందర్ రెడ్డి ఈరోజు రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల పలువురు నేతలు రాజ్యసభకు ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఎన్నికైన సభ్యులు ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు.

# తేజస్వి సూర్య దిష్టి బొమ్మ దగ్ధం


హైదరాబాద్ (మెట్రో న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్ అవిర్భావంతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మను దహనం చేశారు హైదరాబాద్ సెంట్రల్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.నితెలంగాణ అస్తిత్వం కోసం, హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో సాగిన పోరాటాన్ని దేశ విభజనతో పోల్చడం బీజేపీ కుసంస్కారానికి నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు.. పార్లమెంట్ సాక్షిగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడం తీవ్రంగా ఖండించదగిన విషయం.గా ఆయన తెలిపారు. వెంటనే బీజేపీ పార్టీ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎన్నో సంవత్సరాల పోరాటం మరియు విస్తృత సంప్రదింపుల ఫలితంగా సోనియా గాంధీ నాయకత్వంలో యూపీఏ ప్రభుత్వ కాలంలో ఏర్పడింది. ఇది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం.



ఈ చరిత్రను వక్రీకరించే ఏ ప్రయత్నమూ అసహ్యకరం.నిఅలాంటి అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీ నాయకులపై తెలంగాణ నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు బీజేపీ నాయకులను తెలంగాణలో అడుగు పెట్టనివ్వమని ఆయన గట్టిగా హెచ్చరించారు

# సంక్షోభం కొనసాగితే విమానాలు రద్దే..!

ఇంటర్నెట్ డెస్క్: ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్లు చేస్తున్న యుద్ధం కారణంగా అనేక దేశాలు ఇంధన కొరత ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అంతర్జాతీయ ఇంధన సంస్థ కీలక వ్యాఖ్యలు చేసింది. ఐరోపా వద్ద జెట్ ఫ్యుయల్ మరో ఆరు వారాలకు సరిపడా మాత్రమే ఉందని తెలిపింది. చమురు సంక్షోభం ఇలాగే కొనసాగితే.. విమాన సర్వీసులు రద్దు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని హెచ్చరించింది.హర్మూజ్ జలసంధి మార్గంలో ఇంధనం, గ్యాస్తోపాటు కీలక సరఫరా వ్యవస్థలకు ఆటంకం ఏర్పడటం వల్ల ఎన్నడూ చూడని ఇంధన సంక్షోభం ఏర్పడిందని ఐఈఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాతిహ్ బిరోల్ పేర్కొన్నారు. ఈ పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపాయన్నారు. ఈ సంక్షోభం ఎంతకాలం కొనసాగితే, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణానికి అంత ఎక్కువ నష్టం వాటిల్లుతుందన్నారు. దీని ప్రభావం వల్ల పెట్రోల్, గ్యాస్, విద్యుత్ ధరలు పెరుగుతాయన్నారు.




## డీలిమిటేషన్ పేరుతో పెద్ద కుట్ర



ఢిల్లీ (మెట్రో న్యూస్): లోకసభలో మహిళల రిజర్వేషన్ల బిల్లుపై తొలిరోజు గురువారం చర్చలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. డీలిమిటేషన్ పేరుతో పెద్ద కుట్రకు తెగబడుతున్నారని ఆరోపించారు. మహిళా బిల్లుకు ఎవ్వరూ అభ్యంతరం చెప్పడం లేదన్న ప్రియాంక... దాని వెనక దాగి ఉన్న డీలిమిటేషన్‌పైనే అందరికి అనుమానాలు ఉన్నాయన్నారు. మహిళల బిల్లుకు సంబంధించి.. తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇదివరకే ప్రధాని వద్దకు వెళ్లి మద్దతు తెలియజేశారని గుర్తుచేశారు.






## లోక్‌సభ స్థానాలపై అమిత్ షా క్లారిటీ

# ఏపీలో 38..తెలంగాణలో 26

ఢిల్లీ (మెట్రో న్యూస్): డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాల వాటాలో ఎలాంటి తగ్గింపు ఉండబోదని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వివరణ ఇచ్చారు. పునర్విభజన బిల్లు నేపథ్యంలో దక్షిణాది రా(ష్టాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రతిపక్ష ఎంపీల ఆందోళనకు స్పందిస్తూ... అమిత్ షా మాట్లాడారు. దక్షిణాది రా(ష్టాల సీట్లు పెరగడమే కాకుండా... పార్లమెంట్‌లో వాటాలు కూడా పెరుగుతాయని లెక్కలు చెప్పారు. సీట్లు, లోకసభలో వాటాలు... రెండూ పెరుగుతాయని... చెప్పుకొచ్చారు. కర్ణాటకలో 28 నుంచి 42, ఆంధ్రప్రదేశ్‌లో 25 నుంచి 38, తెలంగాణలో 17 నుంచి 26, కేరళంలో 20 నుంచి 30, తమిళనాడులో 39 నుంచి 59 సీట్లకు చేరుకుంటాయన్నారు. దక్షిణాది రా(ష్టాలలో జనాభా కన్నా కూడా ఎక్కువ సీట్లు పెరిగి... ఇప్పుడున్న దానికంటే మెరుగైన వాటా ఉంటుందని వివరించారు. విపలు కావాలనే ఈ విషయంలో ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయని కేంద్ర హోం మంత్రి పేర్కొన్నారు. దక్షిణాదిన ఉన్న అన్ని రా(ష్టాలలోనూ ఇప్పుడున్న శాతం పెరగబోతుందన్నారు. శుక్రవారం పూర్తి నివేదికను సభ ముందు ఉంచుతామన్నారు.

## సీఎం సభను పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ

**మెట్రో న్యూస్, కాటారం:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ బుధవారం పరిశీలించారు. సీఎం బహిరంగ సభ నిర్వహణకు అనువుగా ఉన్న కాటారం మండలం నస్తూర్ పల్లిలో సభా వేదిక, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు మౌలిక సదుపాయాలను అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణపై విద్వేషపూరిత వ్యాఖ్యలా.. బీజేపీ ఎంపీ సూర్యను సస్పెండ్ చేయాలి

### ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు డిమాండ్



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్యను వెంటనే పార్లమెంటు నుండి సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటుపై తేజస్వీ సూర్య వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం అని, ఆయనపై బీఎన్ఎస్ఎస్ కింద కేసు నమోదు చేయాలన్నారు. బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు ఆయన రాజకీయ అజ్ఞానానికి, తెలంగాణ పట్ల ఉన్న వివక్షాపూరిత ఆలోచనా ధోరణికి అద్దం పడుతున్నాయని దాసోజు తీవ్రంగా ఖండించారు. కర్ణాటక ఎంపీ తేజస్వీ సూర్యకు భారత రాజ్యాంగం మీద కనీస అవగాహన లేకపోవడం విచారకరం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం. దేశ అత్యున్నత పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించి, రాష్ట్రపతి గెజిట్ విడుదల చేసిన పవిత్ర ప్రక్రియను.. బ్రిటిష్ వారు మత ప్రాతిపదికన చేసిన దేశ విభజనతో పోల్చడం పార్లమెంటరీ వ్యవస్థను ధిక్కరించడమే. ఇది సభను తప్పుదోవ పట్టించడమే కాకుండా, భారత రాజ్యాంగ స్ఫూర్తిని కించపరచడమేనని దాసోజు వ్యాఖ్యానించారు. స్వదేశంలోని ఒక రాష్ట్రాన్ని శత్రుదేశమైన పాకిస్థాన్‌తో పోల్చడం క్షమించరాని నేరం మరియు ఇది దేశద్రోహంతో సమానం.

# హైదరాబాద్‌లో ప్రోటోల్యాబ్స్ జీసీసీ

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** అధునాతన ఇంజనీరింగ్, డిజిటల్ తయారీ సంస్థ ప్రోటోల్యాబ్స్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి గ్లోబల్ సామర్థ్య కేంద్రం (జిసిసి) ఏర్పాటుకు ముందుకొచ్చిందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. దీని స్థాపనతో 300 మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు దొరుకుతాయని ఆయన తెలిపారు. అమెరికాలోని మిన్నెసోటా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే ప్రోటోల్యాబ్స్ స్థానిక ఆరోహన్ గ్లోబల్ కన్సల్టెంగ్‌తో కలిసి ఈ జిసిసిని నెలకొల్పుతోంది. గురువారం నాడు ప్రోటోల్యాబ్స్ ప్రతినిధి బృందం సచివాలయంలో శ్రీధర్ బాబుతో బేటీ అయింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు తమ విస్తరణ కార్యక్రమాలను వివరించారు. జిసిసి ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసుకోవడం పట్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు. 'గడచిన ఏడాది కాలంలో 80 జిసిసిలు ఇక్కడ ఏర్పాటయ్యాయి. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, చక్కని ఎకో సిస్టం ఉండటం వల్ల జిసిసిలను ఆకర్షించగలుగుతున్నాం. డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు కూడా తెలంగాణా ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. నైపుణ్యం ఉన్న ఇంజనీరింగ్ మానవ వనరులు, పటిష్టమైన డిజిటల్ మౌలిక వ్యవస్థ, పరిశ్రమలకు అనుకూలమైన విధానాలు, వేగంగా విస్తరిస్తున్న తయారీ రంగం, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీలకు అగ్రగామి గమ్యస్థానంగా తీర్చిదిద్దాయి' అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. డిజైన్, ఇంజినీరింగ్, ప్రోటోటైపింగ్, తయారీ రంగాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించిందని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన ఇంజినీరింగ్, డిజిటల్ తయారీ సాంకేతికతలు, ఉత్పత్తి అభివృద్ధి రంగాల్లో విస్తృత కార్యకలాపాలు సాగనున్నాయని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

# మార్కెటింగ్ వ్యవస్థ లోపాలపై రైతు కమిషన్ సమీక్ష




**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలో జరుగుతున్న లోపాలపై రైతు కమిషన్ గురువారం కార్యాలయం లో సమీక్ష నిర్వహించింది. ఇటీవల వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలో జరుగుతున్న లోపాలను స్వయంగా పరిశీలించిన కమిషన్ సమీక్ష కు పూనుకుంది. వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆకస్మిక తనిఖీల్లో వచ్చిన సమాచారం వరంగల్ లోని ఎనుమాముల వంటి ప్రధాన వ్యవసాయ మార్కెట్లలలో జరిపిన పరిశీలనలో కూరగాయలు, పండ్లు, పూల మార్కెట్లలో రైతులకు అన్యాయం జరుగుతున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిన నేపథ్యంలో కమిషన్ నిర్వహించిన సమీక్ష మున్ముందు ఉపాయుక్తంగా ఉండనుంది. మధ్య దళారీ వ్యవస్థ విస్తృతంగా పెరిగి ఉండటం వల్ల రైతులకు న్యాయమైన ధరలు అందకపోవడం ప్రధాన సమస్యగా సమీక్షలో గుర్తించారు. సమావేశంలో పాల్గొన్న ప్రతినిధుల నుండి విలువైన సూచనలు, సలహాలు స్వీకరించినట్టు కమిషన్ ఛైర్మన్, సభ్యులు తెలిపారు. ఈ సూచనల ఆధారంగా వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలో సంస్కరణలు తీసుకువచ్చే విధంగా సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలోనే సమర్పించనున్నట్లు వెల్లడించారు. రైతులకు లాభదాయకమైన, పారదర్శకమైన మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండ రెడ్డి, సభ్యులు రాములు నాయక్, భూమి సునీల్, భవానీ రెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, కె.వి.ఎన్ రెడ్డి, లక్ష్మీబాయి డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, పుష్పా రాణి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రాజ్‌కుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సారంపల్లి మల్లారెడ్డి వైస్ ప్రెసిడెంట్, సిపిఎం, పాశ్య పద్మ తెలంగాణ రైతు సంఘం తదితరులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, కమిషన్ ఏజెంట్లు, ప్రకృతి వ్యవసాయ రైతులు, ఐటిడిఏ అధికారులు, మీడియా ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ వాటా తగ్గితే ఊరుకోండీ లిమిటేషన్‌పై కేంద్రానికి కవిత అల్టిమేటం



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** నియోజకవర్గాల పునర్విభజనలో తెలంగాణకు అన్యాయం చేసే కుట్ర జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ పార్లమెంట్‌లో తెలంగాణకు రాజకీయ ప్రాతినిధ్యాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం కుట్రలు సాగనివ్వమని హెచ్చరిస్తూ గురువారం వీడియో సందేశం రిలీజ్ చేశారు. మహిళ బిల్లుకు, డీలిమిటేషన్ బిల్లుకు అసలు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మహిళ బిల్లును ఎప్పుడో ఆమోదించారని డీలిమిటేషన్, మహిళ బిల్లు వేర్వేరు అంశాలని చెప్పారు. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి డీలిమిటేషన్ అంశాన్ని కాల్చాలని ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తామంటే ఉరుకునేదే లేదని హెచ్చరించారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణకు రాజకీయ ప్రాతినిధ్యం 3.13 శాతంగా ఉందని చెప్పారు. డీలిమిటేషన్‌కు ఏ ప్రాతిపదికన తీసుకున్న సరే తెలంగాణ ప్రాతినిధ్యం ఏ మాత్రం తగ్గొద్దని కవిత తేల్చి చెప్పారు. మొత్తంగా 50 శాతం సీట్లు పెంచుతామంటూ ప్రతిపాదించటం కూడా సరైన పద్ధతి కాదన్నారు. దీని కారణంగా తెలంగాణ రాజకీయ ప్రాధాన్యం భారీగా తగ్గుతుందన్నారు. కేంద్రం చెప్పే లెక్కల కారణంగా పెద్ద రాష్ట్రాలకు మాత్రమే ప్రయోజనం జరుగుతుందన్నారు. ఇప్పటికే నిధులు, జాతీయ ప్రాజెక్ట్ లకు హోదా ఇచ్చే విషయంలో తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలంగాణ ప్రాతినిధ్యం మరింత తగ్గితే ఇంకా అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే మహిళ బిల్లుకు బీసీ సబ్ కోటాను లింక్ చేయాలని సూచించారు.

## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో కలెక్టర్ ఎస్పీ సమావేశం



**మెట్రో న్యూస్ కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం వాడ గ్రామంలో ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని ధన్వాడలోని రాష్ట్ర ఐటి రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మేడిగడ్డకు చేరుకుని ప్రాజెక్టును పరిశీలిస్తారని, అనంతరం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి, తరువాత జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, రవాణా, హెలిప్యాడ్, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మహాదేవ పూర్ పిఏ సీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ వ్యాఖ్యలు అజ్ఞానానికి పరాకాష్ట: మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, (మెట్రో న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఈ వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. బీజేపీ నేతలకు తెలంగాణ ఉనికి అన్నా, ఇక్కడి ప్రజల అభ్యున్నతి అన్నా మొదటి నుంచి కడుపుమంట అని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం.. అనేది వందలాది మంది యువకుల బలిదానాలు, దశాబ్దాల సుదీర్ఘ పోరాట ఫలితం. రాజ్యాంగబద్ధంగా పార్లమెంటు ఆమోదించిన ప్రక్రియను దేశ విభజనతో పోల్చడం ఎంపీ అజ్ఞానానికి పరాకాష్ట. గతంలో ప్రధాని మోదీ కూడా 'తల్లిని చంపి బిడ్డను వేరు చేశారు' అని మాట్లాడారు. ఆ విద్వేష భావజాలమే ఇప్పుడు ఎంపీ తేజస్వీ సూర్య మాటల్లో ప్రతిబింబిస్తోంది అని మంత్రి దుయ్యబట్టారు. రాజకీయ లాభనష్టాలను బేరీజు వేసుకోకుండా, తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గుర్తించి సోనియా గాంధీ ధైర్యంగా నిర్ణయం తీసుకున్నారని మంత్రి గుర్తు చేశారు. ఒక తల్లి మనసుతో తెలంగాణ బిడ్డల ఆవేదనను అర్థం చేసుకున్న వ్యక్తి సోనియా గాంధీ. కానీ బీజేపీ నేతలు మాత్రం నిత్యం విషం చిమ్ముతూనే ఉన్నారు. ఓట్ల కోసం ఇక్కడి ప్రజలను వాడుకుంటూ, మనసులో మాత్రం తెలంగాణ పట్ల విద్వేషాన్ని నింపుకున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చిన్న రాష్ట్రమైన తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంటే... ఓర్వలేకనే బీజేపీ ఇలాంటి వివాదాలకు తెరలేపుతోందని జూపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడితే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని మంత్రి హెచ్చరించారు.

## బయ్యారంలో గ్రామసభ




**మెట్రో న్యూస్ కాటారం** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల పరిధిలోగల బయ్యారం గ్రామంలో చిన్న కాలేశ్వరం ప్రధాన కాలువ తవ్వకంలో నష్టపోయే రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు రైతులతో కాటారం డిప్యూటీ తహసిల్దార్. రామ్మోహన్ గ్రామ సభ నిర్వహించారు. 2013లోని సెక్షన్ 11(2) ప్రకారం, చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం చిన్న కాలేశ్వరం కు సంబంధించిన పోలారం సిస్టర్న్ కింద ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీలు. మైనర్ కాలువల తవ్వకానికి బయ్యారం గ్రామానికి చెందిన. 23-10 గుంటల ఎకరాలు భూసేకరణ నిమిత్తం బయ్యారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించబడింది. ఇట్టి గ్రామ సభలో భూములు కోల్పోయే రైతులకు వారి భూముల విస్తీర్ణ వివరాలు తెలియజేసి, పరిహారం గురించి చర్చించబడింది. ఈ గ్రామ సభలో భూములు కోల్పోయే రైతులు, నాయబ్ తహశీల్దార్ కాటారం, స్పెషల్ నాయబ్ తహశీల్దార్ (భూసేకరణ), భూసేకరణ కార్యాలయ సిబ్బంది, ఇరిగేషన్ శాఖ అధికారులు, బయ్యారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## తేజస్వి సూర్య క్షమాపణ చెప్పాలి: మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** తెలంగాణ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తేజస్వి సూర్య వెంటనే తన మాటలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. స్పీకర్ ఓం బిర్లాకి లేఖ ద్వారా పిర్యాదు చేస్తున్న తెలంగాణ పై అవహేళనగా మాట్లాడిన తేజస్వి సూర్య పార్లమెంట్ సభ్యత్వాన్ని తొలగించి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు గురువారం ఆయన గాంధీ భవన్లో మీడియాతొ మాట్లాడారు. తేజస్వి మాటలు పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పైలోక్ సభ , రాజ్యసభ లో పాస్ చేసిన బిల్లులు అవమానపరుస్తుంటే తెలంగాణ నుండి ఎంపికైన 8 మంది బిజెపి పార్లమెంట్ సభ్యులు చీము నెత్తురు లేకుండా వాటిని విని ఎంజాయ్ చేసే దౌర్భాగ్య పరిస్థితి ఉంటే తెలంగాణ తల్లి రోదించే పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ పై బీజేపీ ఎంపీ తేజస్వి మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం , అమరవీరులకు అవమానపరచడమే కాదు ఉద్యమస్ఫూర్తికి విఘాతం కలిగించేలా మాట్లాడారన్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావుతొ పాటు కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్ ,8 మంది ఎంపీలు తెలంగాణ బిడ్డలు అయితే తెలంగాణ తల్లిని అవమానపరుస్తుంటే చూస్తూ ఊరుకుంటే మంచిదా అని పొన్నం ప్రశ్నించారు. ఇప్పటికైనా మీరు మాట్లాడకుండా ఉంటే తల్లికి ద్రోహం చేసినవారిగా మిగులుతారన్నారు ఆనాడు తెలంగాణ కోసం రాజీనామా చేయకుండా పరారైన వ్యక్తి ..తెలంగాణ కు ప్రాధాన్యం వహిస్తున్న కేంద్ర మంత్రిగా తెలంగాణ ఏర్పాటు ను కించపరుస్తూ ప్రధాని మాట్లాడితే మంత్రి పదవి నుండి తొలగిస్తారేమో అని కిషన్ రెడ్డి స్పందించటం లేదన్నారు.

## ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి డిమాండ్




**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** తెలంగాణ ఏర్పాటును భారత్-పాక్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు అమరవీరుల త్యాగాలను, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ అన్నారు. 1200 మంది విద్యార్థుల బలిదానాలతో, సుదీర్ఘ ప్రజాస్వామ్య పోరాటం ద్వారా సిద్ధించిన తెలంగాణను మత విద్వేషాల దేశ విభజనతో పోల్చడం బీజేపీ అజ్ఞానానికి, విద్వేషపూరిత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. తెలంగాణలో ఓట్లు దండుకుంటున్న బీజేపీ నేతలు, ఢిల్లీలో రాష్ట్ర ఉనికిని అవమానిస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారని, మీరు తెలంగాణ బిడ్డలా లేక గుజరాత్ పాలకుల గులాములా? అని ఆయన నిలదీశారు. నియోజకవర్గాల పునర్విభజన సాకుతో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అహర్నిశలు పోరాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం అంటే తెలంగాణ ప్రజలను అవమానించడమేనని అన్నారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేదంటే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోదని, తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు

# పాత లెక్కలు.. కొత్త జిల్లాలు.. ఏపీ, టీఎస్ లో విభజన సవాళ్లు

దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రం సమాయుత్తమైంది. గురువారం నుంచి ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల సంఖ్య పెంపు, పునర్విభజనపై రాజ్యాంగ సవరణకు రంగం సిద్ధం చేస్తోంది. అయితే 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే కేంద్ర నిర్ణయం అనేక ప్రశ్నలకు తెరలేపుతోందని అంటున్నారు. ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాలలో పునర్విభజన సవాల్ గా మారే అవకాశం ఉందని అంటున్నారు. టార్గెట్ 2029 2011 జనాభా లెక్కలు ఆధారంగా పునర్విభజన చేయాలని కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుతం జనాభా గణన కార్యక్రమం మొదలైనప్పటికీ, పాత లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రం భావిస్తోంది. దీనికి పలు ముఖ్య కారణాలను చూపుతోంది. 2029 ఎన్నికల నాటికి పునర్విభజన ప్రక్రియ పూర్తి చేసి కొత్త నియోజకవర్గాలతోనే ఎన్నికలకు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. తాజాగా నిర్వహిస్తున్న జనగణన ప్రకారం పునర్విభజన చేయాలంటే 2029 ఎన్నికల నాటికి ప్రక్రియ పూర్తి చేయడం సాధ్యం కాదనే కారణంగా 2011 జనగణన లెక్కల ఆధారం చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు.రెండు రాష్ట్రాల్లో ఒకటే పరిస్థితి అయితే కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల దేశంలో మరెక్కడా సమస్య రాకపోయినా, ఏపీ, తెలంగాణలో మాత్రం పలు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అంటున్నారు. 2011 జనగణన తర్వాత రాష్ట్ర విభజన జరగడంతోపాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల స్వరూపంలోనూ మార్పులు వచ్చాయని చెబుతున్నారు. 2011లో జనగణన చేపట్టిన సమయంలో రాష్ట్రం ఉమ్మడిగా ఉండేది. అప్పట్లో 25 జిల్లాలు మాత్రమే ఉండేవి. ఈ జిల్లాల ఆధారంగానే జనగణన పూర్తి చేశారు. ఇప్పుడు పాత లెక్కల ఆధారంగానే నియోజకవర్గాలు పునర్విభజన చేస్తామంటున్నారు. అయితే అప్పట్లో ఒకే రాష్ట్రంగా ఉన్న

## //ఎడిటోరియల్//


ఏపీ రెండుగా విడిపోవడంతోపాటు రెండు రాష్ట్రాల్లోనూ కొత్త జిల్లాలు పుట్టుకురావడం విభజన ప్రక్రియకు అవాంతరంగా మారే సూచనలు కనిపిస్తున్నాయని అంటున్నారు. పాత లెక్కలతో సాధ్యమా? ఈ పరిస్థితుల్లో పాత లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన సాధ్యమా? అన్న ప్రశ్న ఉదయిస్తోందని అంటున్నారు. 2011 తర్వాత ఏపీ రెండుగా విడిపోవడం విభజిత ఆంధ్రప్రదేశ్ లో జిల్లాలు 13 నుంచి 28కి పెరిగాయి. అదేవిధంగా తెలంగాణలో పది జిల్లాలు 33 అయ్యాయి. అంతేకాకుండా విభజన సమయంలో తెలంగాణ పరిధిలో ఉన్న కొన్ని మండలాలను ఏపీలోకి తీసుకువచ్చారు. ఆయా మండలాలను ఏపీలోని రంప చోడవరం నియోజకవర్గంలో చేర్చారు. అప్పటివరకు ఈ మండలాలు తెలంగాణలోని ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఉండగా, విభజన అనంతరం అరకు పార్లమెంటు పరిధిలో చేర్చారు. తెలంగాణలో కొత్త మండలాలు కూడా.. ఇప్పుడు పాత లెక్కల ప్రకారమే విభజన అంటే అప్పట్లో ఉన్న ఉమ్మడి జిల్లాల ఆధారంగా నియోజకవర్గాలను విభజించాల్సివుంటుందని అంటున్నారు. అయితే తెలంగాణలో జిల్లాలతోపాటు కొత్త మండలాలను ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా నుంచి పోలవరం నిర్వాసిత మండలాలు ఏపీలోకి మారడం కూడా సమస్యగా మారవచ్చని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ సమస్యను కేంద్రం గుర్తించిందా? లేదా? అన్నదే ఇప్పుడు ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ఈ విషయమై ముందుగా క్లారిటీ లేకపోతే, విభజన ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. దీనివల్ల కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం 2029 ఎన్నికల నాటికి పునర్విభజన ప్రక్రియ పూర్తి చేయడం సాధ్యమయ్యే పరిస్థితి ఉండదని విశ్లేషిస్తున్నారు.

## హిందూ ఐక్య నినాదమా !

హైందవ హిందూస్తానమా..
హిందూ సమైక్య నినాదమా..
అద్వితీయ సనాతన భారతమా..
హిందూ ధర్మ శక్తి ప్రభోధమా
హిందూ జన జీవన జాగృతమా..
హిందూ మహా సమ్మేళనమా ..!
హిందూ ఆత్మ బంధువులారా..
కదం తొక్కుతూ కదిలిరండీ
హిందూ ఐక్యవేదికను చేరండి
హైందవ పరిరక్షణకు పూనండి
హిందూ సమ్మేళనాలకు తరలండి
జై శ్రీరాం అంటూ నినదించండీ !
గడప లోపల హిందూ కుల ధర్మం
గడప దాటితే హిందూ బంధువులం
మనందరికీ ఒక్కటే కదా దేవాలయం
మన ఏకైక మతం దివ్య హైందవం
మనందరి నడక, నడత ఆదర్శం
మనకు లేరెవరూ సర్వ సమానం !
హిందు బంధువుల జాగృతి కోసం
హిందూవులే పట్టిన మానవహారం
హిందూ ఐక్యవేదిక సమ్మేళనం
పుణ్య భరతమాత పులకింతకు..
జై హిందంటూ నినదించుటకు..
కదం తొక్కుతూ కవాతులు చేస్తూ..
హిందూ సమ్మేళన ప్రాంగణానికి..
కదలి రండీ హిందు దేశభక్తులారా !

-మధుపాళీ, 9949700037

# కంఠ స్వర ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామా !







## మెట్రో తెలంగాణ చావడి

మన కంఠ స్వరమే మన గుర్తింపు. కంఠ స్వరమే సంభాషణలకు పునాది. మన స్వరం మనకు ఖ్యాతిని ఆర్జించి పెడుతుంది. మన వాయిస్ సాగినంత కాలం దాని ప్రాధాన్యం తెలియదు. గొంతు పెకలడం మానేస్తే మన కంఠ స్వర శక్తి ఎంతో తెలుస్తుంది. స్వర ఆరోగ్య పరిరక్షణకు మనం తీసుకునే జాగ్రత్తలు చాలా తక్కువ. పౌర సమాజంతో సమాచార వితరణకు స్వరమే మూలాధారం. గట్టిగా అరవడం, కీచు గొంతుతో ఝూంకారం చేయడం, గట్టిగా నవ్వటం, ఏడ్వడం, పాటలు పాడడం, పడని ద్రవ ఆహార పదార్థాలను తీసుకోవడం, సంభాషణా చాతుర్య మెలకువలు తెలవకపోవడం, పొగ తాగడం లాంటి పలు కారణాలతో మన కంఠ స్వరం అనారోగ్యం పాలు అవుతుందని మనకు తెలుసు. కంఠ స్వరం తడబడిన వేళ సత్వరమే గొంతు వైద్యులను సంప్రదించడం విధిగా చేయాలి. నినిప్రపంచ కంఠ స్వర దినోత్సవం - 2026 ఇతివృత్తం మన కంఠ స్వర ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి, వాయిస్‌ను ప్రభావితం చేసే అంశాలను ప్రచారం చేయడానికి ప్రతి ఏట 16 ఏప్రిల్ రోజున "ప్రపంచ కంఠ స్వర దినోత్సవం" లేదా "వరల్డ్ వాయిస్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. 2026 ప్రపంచ వాయిస్ దినోత్సవం ఇతివృత్తంగా "మన కంఠ స్వరాన్ని సంపక్షించుకోవడం (కేరింగ్ ఫర్ అవర్ వాయిసెస్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. వాయిస్‌లో వచ్చే ప్రతికూల మార్పులను తొలి దశలో గుర్తించడం, సరైన వైద్య చికిత్సలు పొందడం, స్వర సంబంధ ఆరోగ్య పరిరక్షణ పరిశోధనలు కొనసాగించడం, వాయిస్ సమస్యలు ఉన్న వారికి చేయూత ఇవ్వడం, కంఠ స్వర ఆధార కళాకారులను తగు రీతిలో మార్గ నిర్దేశనా చేయడం, వాయిస్ ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు జాగ్రత్తలు అవగాహన పరచడం లాంటి అంశాలతో సమాధానం చెప్పవచ్చు. పాటలు పాడే కళాకారులు, నాటక రంగ కళాకారులు, ఉపాధ్యాయులు, మోటివేషనల్ స్పీకర్స్, ప్రవచనకర్తలు, ఇతర స్వర ఆధార విధులు నిర్వహించే వారు మాత్రం తమ వాయిస్ ఆరోగ్య సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. కంఠ స్వరం మారినట్లు గమనించిన వెంటనే ఈఎన్‌టీ వైద్యుల సలహాలను పొందడానికి అలసత్వం పనికి రాదు. నిత్యం హైడ్రేట్ కావడం లేదా గొంతు తడారకుండా చూసుకోవడం, సరైన స్వర స్థాయిని ఎన్నుకోవడం, తరుచుగా వైద్యుల సలహాలు తీసుకోవడం లాంటి జాగ్రత్తలను పాటిస్తూ, మన కంఠ స్వరంతో పౌర సమాజంతో సత్సంబంధాలను కొనసాగిద్దాం, సరైన వాయిస్ వాడి ఇతరుల మనసు దోచేసుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## మెట్రో ఇలవేల్పు

### శ్రీలంకలోని శాంకరీ క్షేత్ర విశేషాలు..



శ్రీలంక తూర్పు తీరంలో ట్రింకోమలీలో ఉన్న శాంకరీ క్షేత్ర విశేషాల గురించి తెలుసుకుందాం. శాంకరి దేవి ఆలయాన్ని కొన్ని శతాబ్దాలకు పూర్వమే నిర్మితమైంది. 17వ శతాబ్దంలో పోర్చుగీసు వారి ఫిరంగుల వల్ల ఈ ఆలయం ధ్వంసమైంది. ప్రస్తుతం ఆ ప్రదేశంలో ఒక స్తంభం మాత్రం ఉండగా.. దీనికి సమీపంలోనే త్రికోణేశహవర స్వామి అనే శివాలయం ఉంది. దీని పక్కనే కొత్త ఆలయాన్ని ఒక రాతి కొండపై చదునైన ప్రదేశం మీద ఉంది. ఈ ప్రదేశాన్ని 'రావణన్ వీడు' అని పిలుస్తారు. అయితే పోర్చుగీసు వారి ఆక్రమణదారుల నుంచి త్రికోణేశహవర, శాంకరీ దేవి దేవతలను రక్షించడానికి ఆ విగ్రహాలను ఒక బావిలో దాచారు. 1948లో శ్రీలంకకు స్వాతంత్ర్యం వచ్చింది. ఆ తరువాత ట్రినోలో బావిలో దాచి ఉంచిన విగ్రహాలను వెలికి తీశారు. 1952లో స్థానిక హిందూ, తమిళ ప్రజలు కలిసి శాంకరీ దేవి ఆలయాన్ని నిర్మించారు. బావిలో నుంచి వెలికితీసిన విగ్రహాలను ఆలయంలో ప్రతిష్టించినట్లుగా తెలుస్తోంది. ఈ కొండ హిందూ మహాసముద్రం పైన ఉన్న కొండ అంచులో ఉంటుంది. ఈ కొండ అంచునకు సమీపంలోని పవిత్రమైన బిల్వ వృక్షం ఉంది. గర్భాలయంలో శాంకరీ దేవి మతుమై అంబాల్ రూపంలో పూజలందుకుంటోంది. శివుడి ఆనతితో శాంకరీ ఆలయాన్ని పార్వతీదేవికి ఓ రాజభవంతిలా విశ్వకర్మ నిర్మించి ఇచ్చాడని చెబుతుంటారు.




## ధన్వంతరి దేవాలయాలు..


ధన్వంతరిని శ్రీ మహావిష్ణువు అవతారంగా భావిస్తారని ముందుగానే చెప్పుకున్నాం కదా. ఆయుర్వేద పితామహుడిగా పిలుచుకునే ధన్వంతరి ఎలా ఉద్భవించాడో ముందుగా తెలుసుకుందాం. క్షీరసాగరం నుంచి ఒక చేతిలో అమృత కలశంలో మణికుండలాలు ధరించి.. మిగిలిన చేతుల్లో శంఖం, కమలం, ఆయుర్వేద వైద్య గ్రంథంతో క్షీరసాగరం నుంచి ధన్వంతరి ఉద్భవించాడట. సుశ్రుతాచార్యకు ధన్వంతరి శస్త్ర చికిత్సా జ్ఞానాన్ని అందించాడని చెబుతారు. చరకుడు కూడా ధన్వంతరి నుంచే ఆయుర్వేద జ్ఞానాన్ని విస్తరించాడని చెబుతారు. ఆయుర్వేద వైద్య విజ్ఞానానికి సంబంధించినదే చరకసంహిత అని కూడా చెబుతారు.

ఇప్పుడు మన దేశంలో ధన్వంతరి దేవాలయాలు ఎక్కడున్నాయో తెలుసుకుందాం. మన దేశంలో ధన్వంతరి దేవాలయాలు చాలా అరుదు. తమిళనాడులోని శ్రీరంగం రంగనాథస్వామి ఆలయం ఆవరణలో ధన్వంతరి మందిరం ఉంది. ఇది 12వ శతాబ్దంలో నిర్మించినదని మందిరంలో ఉన్న శిలాఫలకం చెబుతోంది. కేరళలో రెండు ధన్వంతరి ఆలయాలున్నాయి. గురువాయూర్.. త్రిస్సూర్‌లకు మధ్య 20 కి.మీ. దూరంలో "నెల్లువాయ" అనే గ్రామంలో ఒకటి.. కేరళలోనే కాలికట్ పట్టణం పరిసరాలలో మరో "ధన్వంతరి క్షేత్రం" ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలో చింతలూరులో ప్రసిద్ధమైన ధన్వంతరి భగవానుని దేవాలయం ఉంది. ఇతర దేశాలైన జర్మనీ, అమెరికా, రష్యా, బ్రిటన్ వంటి దేశాల్లోనూ ఉన్నాయి.

## ఐరావతంపై కూర్చొని దర్శనమిచ్చే సుబ్రహ్మణ్యుడు

పూర్వం సుబ్రహ్మణ్యస్వామి రాక్షస సంహారానికి కావల్సిన శక్తుల కోసం తల్లిదండ్రులైన శివపార్వతుల గురించి చెన్నై నడిబొడ్డున ఉన్న మైలాపూర్ ప్రాంతంలో తపస్సు చేశాడట. అప్పుడు కుమారుడిని అనుగ్రహించిన పార్వతీపరమేశ్వరులు తమ కుమారునికి వేలాయుధాన్ని ఆయుధంగా ఇచ్చారట. అనంతరం ఆ వేలాయుధంతో రాక్షస సంహారం గావించాడని చెబుతారు. అయితే రాక్షస సంహారానంతరం సింగారవేల్‌గా తిరిగొచ్చాడు. అప్పుడు ఇంద్రుడు తన కుమార్తె దేవసేనను ఇంద్రుడికి ఇచ్చి వివాహం జరిపించాడు.అప్పుడు స్వర్గంలో ఇంద్రుడి వాహనమైన ఐరావతంపై దేవసేనతో కలిసి సుబ్రహ్మణ్యస్వామి భూలోకంలోని మైలాపూర్‌కు తిరిగొచ్చాడట. అందుకే ఇక్కడ సుబ్రహ్మణ్యస్వామి.. వల్లీదేవసేనతో కలిసి ఐరావతంపై కూర్చుని దర్శనమిస్తాడు. ఇలాంటి దర్శనం మరెక్కడా లభించదని చెబుతారు. పురాణాల ప్రకారం ఇది అత్యంత అరుదైన దర్శనం అని అంటారు. ఇక్కడి సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకుంటే తప్పనిసరిగా వివాహం కాని వారికి కల్యాణ యోగం, సంతానం లేని వారికి సంతాన యోగం కలుగుతాయని చెబుతారు. మైలాపూర్ క్షేత్రానికి వెళ్లాలంటే.. ముందుగా చెన్నై చేరుకుని.. అక్కడి నుంచి లోకల్‌గా బస్సులు, ఆటోలు వంటి వాటి ద్వారా మైలాపూర్ కపాలీశ్వరస్వామి ఆలయానికి చేరుకోవచ్చు.





# సురక్షిత ప్రయాణానికి కంటి చూపు ప్రధానం,.

### 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా రోడ్డు భద్రతా శిబిరం.

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.



నాగర్ కర్నూల్ బ్యూరో :----(మెట్రో న్యూస్:ఏప్రిల్ 16) సురక్షిత ప్రయాణానికి కంటిచూపు ప్రధానమైనదని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.గురువారం నాగర్‌కర్నూల్ పోలీస్ పరేడ్ మైదానంలో 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న అరైవ్ -అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ,వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్ డ్రైవర్లు,ఇతర వాహనదారులకు కంటి చూపు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు.చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక పరిణామాలకు దారి తీస్తుందని,కంటి చూపు బాగా ఉంటేనే సురక్షిత ప్రయాణం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితి కూడా రోడ్డు భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు.కంటి చూపు సరిగా లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని,అందుకే ఇలాంటి కంటి పరీక్ష శిబిరాలు నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు.డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని నిరంతరం పరీక్షించుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కంటి చూపు ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత ముఖ్యమని,ముఖ్యంగా వాహనదారులు ప్రతి 6 నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారు కచ్చితంగా కళ్లజోళ్లు ఉపయోగించాలని, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు.రోడ్డు మీద క్రమశిక్షణ పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించగలమని అన్నారు.ప్రజలు ఆరోగ్యంగా, సురక్షితంగా,ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే వాహనదారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని,హెల్మెట్,సీటు బెల్ట్ వినియోగం,వాహన వేగ నియంత్రణ,మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం వంటి ప్రాథమిక భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని,డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాల్సిన అవసరాన్ని కూడా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గుర్తు చేశారు."అరైవ్ఉఅలైవ్" వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సురక్షిత ప్రయాణంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని ఆయన చెప్పారు.ప్రతి వ్యక్తి స్వీయ క్రమశిక్షణ పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది,ట్రాన్స్‌పోర్ట్ విభాగ అధికారులు,పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.అధికారులు డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు, భద్రతా ప్రమాణాలపై వివరణ ఇచ్చారు.ప్రజలు పోలీస్ శాఖ, ఆరోగ్యశాఖ సూచనలను పాటిస్తూ రోడ్డు భద్రతకు సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సమాజం మొత్తం కలిసి కృషి చేస్తేనే ప్రమాదాలను తగ్గించి సురక్షిత వాతావరణాన్ని సృష్టించవచ్చని ఆయన ఆకాంక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్.స్వయం గా డ్రైవర్ లకు అక్షరాలను గుర్తించడం లో ఉన్న కంటి సామర్థ్యాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్,డి.ఎస్.పి శ్రీనివాసులు, డిఎంహెచ్వో డాక్టర్ రవి నాయక్ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు .

## హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

### రాజేష్ నాయక్ తారాసింగ్ నాయక్



కోడేర్ (మెట్రో న్యూస్ ఏప్రిల్ 16)కోడేర్ మండలం రేకులపల్లి తండా గ్రామపంచాయతిలో రాజేష్ నాయక్, తారాసింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఏదుల మండలం లో జరిగే హిందూ సమ్మేళనం గోడపత్రిక విడుదల చేశారు. రాజేష్ నాయక్, తారాసింగ్ నాయక్ మాట్లాడుతూ తేదీ 19/04/2026న ఏదులలో జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దిమడుగు పీఠాధిపతి శ్రీశ్రీ కేతావత్ జయరాం గురుస్వామి విచ్చేస్తున్నారు. కావున తాండ ప్రజలు ప్రతి ఒక్కరూ హిందూ సమ్మేళనం కార్యక్రమానికి భారీ సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.

మెట్రో న్యూస్ అచ్చంపేట (ఏప్రిల్ 16):అచ్చంపేట పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం వాహనాలు నడిపే డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.రోడ్డు భద్రత లో భాగంగా డ్రైవర్లు కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించడం ముఖ్యమని అధికారులు తెలిపారు. డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని ఎస్సై సద్దాం తెలిపారు.

## నా వాహనం "నా ఇష్టం" తప్పుడు నెంబరు జెసిబి తో మైనింగ్ దందా పై ఆరోపణలు..?



మెట్రో న్యూస్ జడ్చర్ల మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం శిఖర్‌గాని పల్లి గ్రామంలో అక్రమ మైనింగ్ దందా కొనసాగుతోందన్న ఆరోపణలు వెలువడ్డాయి. అయితే గ్రామానికి చెందిన నరసింహ స్వామి అనే వ్యక్తి టూ 06 జ్ఞ 54443 నెంబర్‌తో జేసీబీ వాహనాన్ని ఉపయోగిస్తూ తప్పుడు నెంబర్‌తో మైనింగ్ కార్యకలాపాలు,నిర్వహిస్తున్నట్లు,స్థానికులు,ఆరోపిస్తున్నా రు.ఈ వ్యవహారంపై సంబంధిత,అధికారులు, పట్టించుకోకుండా చూసీ చూడనట్టుగా, వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. "నా వాహనం, నా ఇష్టం" అన్నట్లుగా నరసింహ స్వామి వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ విషయంపై శిఖర్‌గాని పల్లి గ్రామానికి చెందిన మండ్ల స్వామి జడ్చర్ల సీఐ కమలాకర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, అధికారులకు తప్పుడు సమాచారం అందిస్తూ విచారణను తప్పుదారి పట్టిస్తున్నాడని కూడా ఆరోపిస్తున్నారు.ఈనేపథ్యంలో మైనింగ్ , రెవెన్యూ శాఖ, రోడ్డు రవాణా అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మాజీ మంత్రిని కలిసిన దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు కాశపోగు జాన్.

### మాదిగ మహాశక్తి సంఘానికి సంపూర్ణంగా మద్దతు : జాన్.




గద్వాల ఏప్రిల్ 16 (మెట్రో. న్యూస్ ) మాదిగ మహాశక్తి సంఘాన్ని స్థాపించి దళితులకు భరోసా కల్పిస్తున్న, మాజీమంత్రి, మాదిగ మహాశక్తి వ్యవస్థాపకులు, మోత్కుపల్లి నరసింహులుకు, దళిత జర్నలిస్ట్ ఫోరం సంపూర్ణంగా మద్దతిస్తున్నట్లు, ఫోరం అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ బేగంపేట్ లోని మోత్కుపల్లి నరసింహులు ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాశపోగు జాన్ మాట్లాడుతూ... మాదిగ మహాశక్తి సంఘాన్ని స్థాపించి, సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న మోత్కుపల్లి నరసింహులను అభినందించారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల సాధికారత కోసం మోత్కుపల్లి చేసినా సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. మాదిగ మహాశక్తి ఏ నిర్ణయం తీసుకున్న దళిత జర్నలిస్ట్ ఫోరం సంపూర్ణంగా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు

## కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ, విద్యార్థుల సమస్యలపై ఆరా

### జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ (మెట్రో న్యూస్:ఏప్రిల్ 16) నియోజకవర్గంలోని తిమ్మాజిపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల వసతులను పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. వంటశాలను సందర్శించి, ఆహారం తయారీ విధానాన్ని, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం సక్రమంగా అందుతుందా లేదా అనే విషయాన్ని విద్యార్థులద్వారా వివరంగా తెలుసుకున్నారు .అలాగే విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఉండే సౌకర్యాలు, తాగునీరు, విద్యా బోధన, పరిశుభ్రత వంటి అంశాలపై వారి అభిప్రాయాలను స్వీకరించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే సంకోచం లేకుండా తెలియజేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పాఠశాల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని, విద్యార్థుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. కంప్యూటర్ ల్యాబ్ ను డిఇఓ ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ వెంట మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిని సుజాత, తదితరులు ఉన్నారు

## డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.

### నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్....డిఫెన్స్ డ్రైవింగ్ చేస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు.



నారాయణపేట రూరల్ (ఏప్రిల్ 16)99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన Arrive Alive కార్యక్రమం గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ గార్డెన్ లో గురువారం ఆటో, టాక్సీ, టిప్పర్, ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ డ్రైవర్లకు నిర్వహిస్తున్న కంటి పరీక్షలను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా వయస్సు పెరుగుతున్న కొద్దీ కంటి చూపు మందగించడం, కలర్ బ్లైండ్ వంటి సమస్యలు రావచ్చని, అందువల్ల డ్రైవర్లు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలు సరిగా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గతంలో కంటి పరీక్షలు చేసుకున్న కొంతమందికి కళ్లద్దాలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం కంటి వైద్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడంతో పాటు తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. . ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను పాటించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు, కారులో సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని పేర్కొన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదు, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో రామ్ చందర్, డీఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్, ఆర్టీఓ మేఘా గాంధీ, ఆర్టీఓ మెంబర్ పోశాల్ రాజేష్, సీఐ శివశంకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హరి నారాయణ బట్టడ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్లు సునీల్, మల్లిక, సాయి ఆదిత్య,ఎస్సైలు,వెంకటేశ్వర్లు, రాజు, ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య, సిబ్బంది , డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రగతి సాధించిన ప్రజా ప్రభుత్వం

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల



వనపర్తి మెట్రో న్యూస్ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రెండేళ్లలో అద్భుత ప్రగతి సాధించిన ప్రజా ప్రభుత్వం

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి అన్న రు ఆయన వెంట జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఉన్నారు అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో చిన్నారెడ్డి మాట్లాడుతూతెలంగాణలో కొలువుతీరినహాప్రజా ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, ఆ దిశగానే పని చేస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు

గురువారం జిల్లాలోని పెబ్బేరు మండల కేంద్రంలో సహారా ఫంక్షన్ హాల్ నందు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కార్యక్రమం తో పాటు 'అరైవ్ అలైవ్ ' రోడ్డు భద్రత కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి తో పాటు, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హాకార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత రెండున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చదివి వినిపించారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రెండున్నరేళ్ళ క్రితం కొలువుతీరినహాప్రజా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, ఆ దిశగానే పని చేస్తోందని తెలిపారు. ఈ రెండున్నరేళ్ళ ప్రజలకు చేసిన మంచిని వివరించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గొప్ప కార్యక్రమం తీసుకురావడం సంతోషం కలిగిస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం తో పాటు ప్రజల భద్రత కూడా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యతని, అందులో భాగంగానే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను నిలుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి బాగా ఖర్చు చేస్తుందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఎంత ఎత్తుకు ఎదిగిన సొంత ఊరిపై మమకారం కలిగి ఉండాలని, సొంత ఊరికి సేవ చేయాలని సూచించారు. పెబ్బేరు మండలం మంచి విద్యావంతులు చైతన్యం కలిగిన ప్రాంతమని, రాబోయే రోజుల్లో డీలిమిటేషన్లో భాగంగా పెబ్బేరు నియోజకవర్గం అవకాశాలు ఉన్నాయని, కాబట్టి ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకొని పట్టణాన్ని మంచిగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. బెల్ట్ షాపులు లేకుండా గ్రామాలను తీర్చిదిద్దుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పట్టణాల్లో 33% పచ్చదనం కనిపించే విధంగా ప్రతి ఒక్కరూ చొరవ చూపించాలన్నారు. అదేవిధంగా రైతులందరూ పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. కృత్రిమ ఎరువుల అత్యధికంగా వాడకుండా సేంద్రియ ఎరువులను ఉపయోగించి వ్యవసాయం చేయాలని సూచించారు. ప్రస్తుతం పామాయిల్ కు మంచి డిమాండ్ ఉందని రైతులు పంట వేయడానికి ముందుకు రావాలని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఈ రెండున్నర ఏళ్లలో ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అందించింది, ఏ విధమైన అభివృద్ధి చేసింది అనే విషయాలను ప్రజలకు వివరించడమే కాకుండా, ఇంకా ప్రజలకు కావాల్సిన అవసరాలను తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, గృహ జ్యోతి, రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను ప్రజలకు వివరించారు. విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం త్వరలోనే పాఠశాలల విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ సదుపాయాన్ని కూడా అమల్లోకి తీసుకురానుందని తెలిపారు. పెబ్బేరు మండలం విషయానికి వస్తే మండలంలో 364 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మొత్తం 4046 మంది రైతుల నుంచి 2025-26 ఖరీఫ్ పంట కొనుగోలు చేసి జరిగిందన్నారు. 6737 మంది మహిళలకు ఏకరూప చీరలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 1144 మహిళా స్వయం సహాయక సంఘాలకు 1.81 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు చేయడం జరిగిందన్నారు.హాహాపేద ప్రజలు కరెంటు బిల్లు భారాన్ని మోయకుండాహాహాఇబ్బందులను తొలగిస్తూ గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలో 4894 మంది లబ్ధిదారులు గృహజ్యోతి ఫలాలను పొందుతున్నట్లు తెలిపారు.డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని సూచించారు.కార్యక్రమంలో డి ఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో యాదయ్య, డిటిఓ మానస, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ సుమిత్ర, కార్మిక శాఖ అధికారి రవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, నాయకులు యాదయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులు





జోగులాంబ గద్వాల జిల్లా ఏప్రిల్ 16( మెట్రో న్యూస్) భారత రాజ్యాంగం నిర్మాణ కర్త, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని ఈ రోజు హైదరాబాద్ లోని అంబేద్కర్ కళ భవనంలో బాబు జగ్జీవన్ రావ్, బిఆర్ అంబేద్కర్ గారి ఉత్సవాల కమిటీ, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కో చైర్మన్ సుదర్శన్ బాబు, మాజీ మంత్రి మొత్కుపల్లి నర్సింహులు, దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్, చేతుల దళిత రత్న అవార్డును అందుకోవడం జరిగింది. సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటు, దళిత జర్నలిస్టుల పోరంలో దళిత జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ముందుకు వెళ్తున్న సందర్భంగా వారి సేవలను గుర్తించి దళిత రత్న అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని ధనుష్ తెలిపారు. ఈ అవార్డు ద్వారా బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ అవార్డుకు కృషి చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారికి, ఉత్సవాల కమిటీ సభ్యులకు, దళిత జర్నలిస్టుల పోరం కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన పి. మంజుల




గట్టు (మెట్రో న్యూస్, ఏప్రిల్ 16): జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్ గా గురువారం పి.మంజుల ప్రిన్సిపాల్ గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో మహబూబ్ నగర్ జిల్లాలోని యమనగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ జూనియర్ లెక్చరర్ గా పని చేస్తూ, ఇటీవల పదోన్నతి పొంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టుకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసియా ఖండంలోనే వెనుకబడిన ఈ ప్రాంత కళాశాలకు ప్రిన్సిపాల్ గా రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. గ్రామ పెద్దల , ప్రజాప్రతినిధుల ,అధ్యాపక అధ్యాపకేతర, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో కళాశాల అభివృద్ధికి విద్యార్థుల ప్రతిభను పెంచి వారు భవిష్యత్తులో విద్య , ఉద్యోగ పరంగా ఒక అత్యున్నత స్థాయికి చేరే విధంగా నా సాయశక్తులుగా కృషి చేస్తానని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కళాశాల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తు కొరకు సహకారం అందించాలని కోరడం జరిగింది. నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కళాశాల అధ్యాపక ,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలుకుతూ శాల్వలతో సత్కరించడం జరిగింది. పూర్వపు ఎఫ్ ఏ సి ప్రిన్సిపాల్ మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం హృదయ రాజు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు ప్రిన్సిపాల్ మేడమ్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత.

### రక్తదానం చేయాల్సింది హాస్పిటల్ లో - రోడ్ల మీద కాదు.

### నేనావత్ బాలు నాయక్ .



దేవరకొండ. మెట్రో న్యూస్.....దేవరకొండ నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొని, వాహనదారులకు ఉచిత హెల్మెంట్ పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ .ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు పలు సూచనలు చేశారు.గ్రామంలోకి వచ్చే వాహనాలకు హెల్మెట్ ధరిస్తేనే లోపటికి అనుమతించాలని సూచించారు.రాష్ట్రంలో నిత్యం రోడ్డు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని వాటిని నివారించడానికి అవగాహన ద్వారానే సాధ్యమని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో "అలైవ్ - అలైవ్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే గారు వివరించారు.ప్రతి పౌరుడు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారు ఇద్దరు హెల్మెట్ ధరించాలని ఎమ్మెల్యే అన్నారు.కార్లలో ప్రయాణిస్తున్న వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని నిర్ణీత వేగాన్ని మించి వాహనాలను నడపవద్దని ఎమ్మెల్యే సూచించారు.ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రాణ నష్టాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రజల భద్రత కోసం ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత , మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయాలి

### సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక మండల సభ

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్




మెట్రో న్యూస్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి: ప్రజల సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మునగాల మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన మండల సభలో జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను అధికారులు గుర్తించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామ సభలలో ప్రజా సమస్యలపై అందరూ సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమం అందరికి చేరడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గ్రామ, మండల వ్యవస్థ బలోపేతం అయ్యి వేగవంతంగా సేవలు అందించాలని తెలిపారు. సమస్య లేని గ్రామాలు ఉండవని, సమస్యను గుర్తించి సత్వరమే సమస్యకు పరిష్కారం ఏ విధంగా జరుగుతుందో ఆలోచన చేసి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన అందరికి చేరాలని, చాలా మందికి ప్రభుత్వ పథకాలపై అవగాహన లేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.200కోట్లతో యాంగ్ ఇండియా స్కూళ్లను నిర్మిస్తుందన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును కలెక్టర్ వివరించారు. మహాలక్ష్మి, గృహ జ్యోతి రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం - ఇంటర్మీడియట్, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వివిధ పథకాల లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై తల్లిదండ్రులు ఆజాగ్రత్తగా ఉండడం వల్ల చాలా మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. రోడ్డు నియమాల గురించి రోడ్లపై పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలని హెల్మెట్ వాడడం సిట్ బెల్ట్ ధరించడం గురించి వివరించాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదు అనే విషయం గురించి తల్లిదండ్రులకు లేఖల ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరిస్తామని సీట్ బెల్ట్ పెట్టుకుంటామని మద్యం తాగి వాహనాలు నడపమని తల్లిదండ్రుల నుండి పిల్లలు ప్రామిస్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.శిరీష, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్, సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం వలనే నిత్యం రోడ్డు ప్రమాదాలు

### ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



మెట్రో న్యూస్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి: రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం మునగాల మండల పరిధి ఆకుపాముల గ్రామంలోని మాంటిస్సోరీ పాఠశాలలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ హాజరై మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు పాటించకుండ నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఎక్కువ మంది మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన వారే ఉన్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపటంతో రోడ్డు ప్రమాదంలో గాయాలై ఆసుపత్రి పాలై మృతి చెందడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు. చిన్న తప్పు పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందన్నారు. నేటి యువత రేపటి దేశ భవిష్యత్తు అని రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, తమ కుటుంబ సభ్యులకు, తమ స్థానిక ప్రాంతాల్లోని వ్యక్తులకు రోడ్డు భద్రత నియమాల గురించి తెలియజేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని, పోలీస్ , రవాణా, ఇతర శాఖలు సంయుక్తంగా ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కూల్ బస్సులో ప్రయాణం చేసేటప్పుడు చేతులు బయట పెట్టవద్దన్నారు. రోడ్డు నియమాలు పాటించేలా పిల్లలు తల్లిదండ్రులకు తెలపాలని, రోడ్డు భద్రత నియమలపై స్కూల్ లో పాఠాలు చెప్పాలని స్కూల్ అధికారులను కలక్టర్ సూచించారు.

**హెల్మెట్ & సీట్ బెల్ట్ తప్పనిసరి**

**ఎస్పీ నరసింహ**

రోడ్డుపై వాహనాలు నడిపే వారు రోడ్డు నిబంధనలు పటిస్తూ సురక్షితంగా మీమీ గమ్యలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. రోడ్డుపై బైకులు, స్కూటీలు నడిపే వారు క్రమం తప్పకుండా వాహనము నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలన్నారు. కార్ నడిపే వారు సీట్ బెల్ట్ ధరించకుండా వాహనం నడపరాదు అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనాలు నడిపే వారు ఇంటి వద్ద మీ కొసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారన్న విషయం గుర్తుంచుకోని వాహనాలు నడపాలన్నారు. వాహనం నడిపే వారు ప్రతి ఒక్కరు రోడ్డు నియమనిబంధనలు పాటించాలన్నారు. రోడ్డుపై నిత్యం జరిగే ప్రమాదాలు హెల్మెట్ లేకుండా వాహనము తోలడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీట్ బెల్ట్ వినియోగించకుండా వాహనం నడపడం వల్లనే అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. వాహనాల తనిఖీల్లో పోలీస్ అధికారులను చూసి కొంతమంది వాహనదారులు తప్పించుకొని పారిపోయే క్రమంలో సైతం ప్రమాదాలు జరుతున్నట్లు తెలిపారు. పోలీస్ అధికారులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటారు తప్ప పోలీస్ అధికారుల మాదిరిగా ఉండరు అన్నారు. ప్రజలు బాగుండడం కోసమే పని చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు, పాఠశాల బస్సు డ్రైవర్లకు, ఉపాధ్యాయులకు, పాత్రికేయులకు హెల్మెట్లు అందించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి బాధ్యతగా సీట్ బెల్ట్ ధరించి అందరికీ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలానీ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ అజయ్, స్కూల్ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 19న సూర్యాపేట లో ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలెక్షన్స్

### చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్

### కార్యదర్శి ఎల్, సతీష్ కుమార్



మెట్రో న్యూస్, సూర్యాపేట ప్రతినిధి: ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలెక్షన్స్ -2026అండర్ 7,11,19. బాల, బాలికలకు చెస్ సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్, కార్యదర్శి ఎల్, సతీష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 19 వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలెక్షన్స్ బాల, బాలికలకు స్థానిక టి. టి. డి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పంపించబడతారని షీల్డ్స్, ప్రశంసా పత్రాలు అందిస్తామని చెప్పారు . ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని తెలిపారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని కోరారు.

## పోషకాహారంలో చిరుధాన్యాలు,మిల్లెట్స్ తీసుకోవాలి.

### 44 వ వార్డు కౌన్సిలర్ మలగం రమేష్




మిర్యాలగూడ, మెట్రో న్యూస్.పోషకాహారంలో చిరుధాన్యాలు,మిల్లెట్స్ తీసుకోవాలని 44 వ వార్డు కౌన్సిలర్ మలగం రమేష్ సూచించారు. గురువారం ఐ సి డి ఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో సీతారాం పురం సెక్టార్ లో గల అంగన్వాడీ కేంద్రం లో సి డి పి ఓ రేఖల మమత ఆదేశాల మేరకు నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమాల్లో భాగంగా ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లల తల్లులు సరైన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, అందులో చిరుధాన్యాలు మిల్లెట్స్ తో అదనపు పోషకాలు అందుతాయని సూచించారు. 3-6 సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్వాడి పాఠశాలలకే పంపాలని ప్రవేట్ స్కూల్ కి పంపవద్దని అన్నారు. సూపర్వైజర్ సిహెచ్ పద్మ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లో కన్నా దీటుగా మూడు ఆరు సంవత్సరాల చిన్నారులకు ప్రీస్కూల్ విద్యను అందిస్తున్నామని ఈ అవకాశాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లల యొక్క మానసిక శారీరక ఎదుగుదలకు ఉపయోగపడే విధంగా ఆటపాట కథ సృజనాత్మకత ఉండేవిధంగా పిల్లలకు బోధిస్తామని వివరించారు. తోటి వారితో కలిసి మెలిసి ఉండటం చిన్న వయసులో సరైన పోషక ఆహారం, విద్య లభించకపోతే అది వారి జీవితం పై ప్రభావం చూపుతుందని వివరించారు. అంగన్వాడి ప్రీస్కూలలో చిన్నారులకు ఆహారంతో పాటు ఆరోగ్య పరీక్షలు టీకాలు ప్రాథమిక విద్య అందుతాయని పేర్కొన్నారు. తమ అంగన్వాడి కేంద్రాలలో ప్రేమతో కూడిన సంరక్షణ కల్పిస్తామని దీనితో వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో అందించే ప్రతి ఒక్క సేవను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వా టీచర్లు రమాదేవి,మీనాక్షి, విజయ, మేరాజ్ సుల్తానా, షాహిన్,మల్లీశ్వరి,ఆయా. నాగలక్ష్మి. ఏఎన్ఎం. శోభారాణి.ఆశ వర్కర్స్. అమృత లక్ష్మి లతో బాటు ప్రీ స్కూల్ పిల్లలు. తల్లిదండ్రులు. కిషోర బాలికలు. తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల కార్యాచరణలో భాగంగా, పోచంపల్లి మండలంలోని బాలాజీ గార్డెన్స్‌లో మండల స్థాయి సమావేశం



పోచంపల్లిమెట్రో న్యూస్; రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలనఉప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా, పోచంపల్లి మండలంలోని బాలాజీ గార్డెన్స్‌లో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి .ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం, వివిధ శాఖల ప్రగతి నివేదికలను సమీక్షించడం, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు. అలాగే స్థానిక సమస్యలను గుర్తించడం, అభివృద్ధి ప్రాధాన్యతలను నిర్ణయించడం, ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించడం పై సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేహామాట్లాడుతూ విద్య, వైద్య, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అలాగే రేషన్ కార్డులను త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకోవాలని, సాగునీరు, తాగు నీరు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా పోచంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అర్హులకి 15 అదునాతన ప్యాడి క్లినర్ యంత్రాలనుహా అందించారు..అనంతరం అర్హులకి షాదీ ముబాకర్, కల్యాణలక్ష్మి చెక్కులని అందజేశారు కార్యక్రమంలో అధికారులు తమ శాఖల పనితీరును వివరించగా, ప్రజాప్రతినిధులు స్థానిక సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లుహాప్రజలు పాల్గొన్నారు

## మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి

### : ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి.



తుర్కపల్లి ,ఏప్రిల్ 16(మెట్రో న్యూస్) :తుర్కపల్లి మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దడానికి సర్పంచులు అధికారులు తమ వంతు కృషి చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ మోతిలాల్ లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సభను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అన్ని శాఖల అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి సమస్యల పరిష్కారానికి కృషిచేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలని అన్నారు. సమస్యను గుర్తించి స్థాయి అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేకూరాల చూడాలని అన్నారు. వేసవి కాలం దృశ్య గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాల కల్పనలో ముందుండాలని అన్నారు .దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు .గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు, మండల సమస్యల పరిష్కారానికి మండల సభలు ఉపయోగపడతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్, ఎస్సై తక్యుద్దీన్, పిహెచ్సి డాక్టర్ రుచిరారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ మంజుషారాణి, ఏవో శ్రీ ఉమా, విద్యుత్ ఏఈ బిక్షపతి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ అనంతరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నజీమ్ మునిసా, హౌసింగ్ ఏఈ నరేష్, ఏపీఎం రమణ, సర్పంచులు చాడ భాస్కర్ రెడ్డి, సోముల వెంకటేష్, రాజారాం నాయక్, కవిత మంగితి, మోతీ రామ్ నాయక్ ,సంతోష ,కరుణాకర్, సుధాకర్, రజిని, సాయిలు, ధూప్ సింగ్ నాయక్ రజిత, లక్ష్మి, లావణ్య, రఘు, కమిలి, రాజశేఖర్ ,విజయ, సంతోష్ కుమార్ ,బద్దు నాయక్, సంతోష్ రెడ్డి, రేణుక ,అనురాధ, సిద్ధులు , అన్ని శాఖల అధికారులు,అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ రుక్మాపూర్ సైనిక ప్రవేష పరీక్ష లో మెరిసిన మనీష్ తేజ్..



మెట్రో న్యూస్ ( ఏప్రిల్ 16 )పాలకీడు మండల కేంద్రంలోని మౌనిక న్యూ మాంటిసోరి పాఠశాల విద్యార్థి నెకరకంటి మనీష్ తేజ్ మంగళవారం విడుదలైన తెలంగాణ రుక్మాపూర్ సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆదిమల్ల గోపి మాట్లాడుతూ విద్యార్థి ఎంతో కష్టపడి శ్రమించి విజయం సాధించడాని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన మార్గదర్శకత అందిస్తూ, తెలంగాణ రత్నపూర్ సైనిక్ ప్రవేశ పరీక్షకు తగిన విధంగా సన్నిద్ధం చేసిన ఉపాధ్యాయుల కృషి అమోఘమని అభినందించారు. , అలాగే ఈ విజయాన్ని సహకారించినా తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆ విద్యార్థికి ఉపాధ్యాయులు సౌజన్య, మమత, మనిషా, పద్మ, మణెమ్మ, సునీత, ఝాన్సీ మరియు నాన్ టీచింగ్ శివ, ఇమామ్ ,పద్మ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యమకారుల హక్కుల సాధనకై చలో హైదరాబాద్

వలిగొండ మెట్రో న్యూస్ : వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు జోగు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీలలో చేర్చిన విధంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు సంక్షేమ పథకాలను ఉద్యమకారులకు అందేలా చేయాలని ఉద్యమకారులకు ఒక కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఆదుకోవాలని ఏప్రిల్ 18వ తేదీన హైదరాబాద్ తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు తలపెట్టిన రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశానికి ప్రతి తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ మల్లం వెంకటేశం, బొడిగె సుదర్శన్, కొండూరి సత్తయ్య, ఎదురుగట్ల యాదగిరి, ఐటిపాముల పుష్ప ఉద్యమకారులు పాల్గొన్నారు

# ప్రతి పంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

జూలూరుపాడు(మెట్రో న్యూస్):ప్రతి గ్రామపంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూలూరుపాడు రైతు వేదికలో గురువారం మండల స్థాయి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతమవుతోందన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులు సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యను మధ్యలో ఆపివేసిన (డ్రాప్అవుట్) విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్చే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని వేసవి తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చేయూత వంటి సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని అన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ వ్యవస్థ కీలకమని సర్పంచులు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం మోడల్ గ్రామపంచాయతీలను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. రహదారి భద్రతపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వినూత్న ఆలోచనలతో ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అనంతారం గ్రామంలో భూగర్భ జలాల్లో అధిక ఫ్లోరైడ్ సమస్య కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ గ్రామానికి సురక్షితమైన మంచినీటి సరఫరా కల్పించే దిశగా మిషన్ భగీరథ అధికారులను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో తాళ్లూరి రవి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సర్పంచులు ఉప సర్పంచులు పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.



### ధాన్యం కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకూడదు

### ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

### తాగునీటి సమస్యలపై పరిశీలించిన కలెక్టర్ అంకిత్



జూలూరుపాడు(మెట్రో న్యూస్):ధాన్యం కొనుగోలు విషయంలోరైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. జూలూరుపాడు మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి అనంతరం కరివారిగూడెం గ్రామంలో తాగునీటి పరిస్థితిని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాయిశ్చర్ మిషన్ తూకం యంత్రాలు గ్రేడింగ్ యంత్రాలు తదితర సదుపాయాలను పరిశీలించారు. కొనుగోలు ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం కొనుగోలు వివరాలు ప్రస్తుత సీజన్ అంచనాలు టార్పాలిన్లు గన్నీ బ్యాగుల నిల్వలపై సమాచారం సేకరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. చెల్లింపులు ఆలస్యం కాకుండా తక్షణమే బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని పారదర్శకత పాటించాలని సూచించారు. అనంతరం కరివారిగూడెం గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను పరిశీలించిన కలెక్టర్ తాగునీటి సరఫరాలో ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయంగా బోర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. వేసవి కాలం మొత్తం తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ, మిషన్ భగీరథ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాల్సిందే

### న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

### స్థానిక తాసిల్దార్ కు ఫెలోషిప్ సభ్యులు వినతి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(మెట్రో న్యూస్):దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాల్సిందేనని ఫెలోషిప్ అధ్యక్షులు సి. హెచ్. శామ్యూల్, కార్యదర్శి పాస్టర్ నాని మోజెస్ లు డిమాండ్ చేశారు. తెలంగాణలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల స్థాయిలో క్రైస్తవ పాస్టర్లు సేవకులు విశ్వాసులు ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అనేక హామీలను ఇచ్చిందని వాటిని అమలు చేస్తూనే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేయాలని కోరారు. ఎస్సీ హోదా లేకపోవడం వల్ల విద్యా ఉద్యోగ అవకాశాల్లో అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఏ కులానికి చెందిన వారైనా ఏ మతంలోకైనా మారవచ్చు కానీ ఎస్సీ కులానికి చెందిన వారు మాత్రం క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సి హోదాను కోల్పోవడం రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు వ్యతిరేకమే కాకుండా ఎస్సీ వర్గాలపై వివక్షకు నిదర్శనమని అన్నారు. మతం మారిన కారణంగా తమ హక్కులు కోల్పోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షులు సి. హెచ్. శామ్యూల్, కార్యదర్శి పాస్టర్ నాని మోజెస్ తోపాటు సభ్యులు సదానందం, చంద్రమౌళి, యోసేపు, ప్రమోద్, సందీప్, నెహెమ్యా, వేణుగోపాల్, క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సమీక్షా సమావేశం



కారేపల్లి, మెట్రో ఈవివెనింగ్ ఏప్రిల్ 16 : కారేపల్లి మండల కేంద్రంలో గల వైఎస్ఎన్ గార్డెన్ లో గురువారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి కె.చందనకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల కార్యాచరణ, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు సమగ్రంగా చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, సూపరింటెండెంట్ రమేశ్, వ్యవసాయాధికారి బట్టు అశోక్ కుమార్, విద్యాశాఖ అధికారి జయరాజు, వైద్యాధికారి భూక్య సురేష్, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సీడీపిఓ దయామణి, ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు పాల్గొన్నారు

# జావేద్ ఆకస్మిక మరణం తీరని లోటు

### -టి యు డబ్ల్యూ జే (ఐజెయు) రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో సంతాపం

ఖమ్మం మెట్రో ఈవినింగ్ ఏప్రిల్ 16:సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మహమ్మద్ జావేద్ ఆకస్మిక మరణం పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశం సంతాపం తెలిపింది. జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే విరహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ మాట్లాడుతూ జావేద్ మరణం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. మన యూనియన్ కు, జర్నలిస్టులకు జావేద్ ఎప్పుడూ స్నేహశీలిగా ఉండేవారని అన్నారు. వారి ఆకస్మిక మరణం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, పలువురు రాష్ట్ర కమిటీ సభ్యులు, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, యూనియన్ జాతీయ నాయకులు పాల్గొన్నారు.

### ఆశ్రమంలో జన్మదినం జరుపుకున్న తేజావత్ వినోద్ నాయక్....

### వృద్ధులతో గడిపి సేవా భావం చాటుకున్న యువకుడు...



కొత్తగూడెం ఆర్ సి (మెట్రో న్యూస్): సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న యువకుడు తేజావత్ వినోద్ నాయక్ తన జన్మదినాన్ని వినూత్నంగా జరుపుకున్నారు. సాధారణ వేడుకలకు భిన్నంగా, శ్రీ జ్యోతి అనాథ వృద్ధులు మరియు వికలాంగుల ఆశ్రమాన్ని సందర్శించి అక్కడి వృద్ధులతో కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ వంటి ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. వృద్ధులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి ఆరోగ్యం, రోజువారీ అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కొంతసేపు వారితో గడిపి ఆప్యాయత పంచుకోవడం ద్వారా, వారికి మానసికంగా ధైర్యం ఇచ్చే ప్రయత్నం చేశారు.వినోద్ నాయక్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం తన జన్మదినాన్ని ఒక మంచి కార్యంతో జరుపుకోవడం తన అలవాటుగా మారిందని తెలిపారు. సమాజంలో ఉన్న వృద్ధులు, అనాథలు, వికలాంగుల పట్ల బాధ్యతతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, ముఖ్యంగా యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు.ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు వృద్ధులకు ఆనందాన్ని అందించడమే కాకుండా సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. స్థానికులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వినోద్ నాయక్ చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు.సామాజిక బాధ్యతతో వ్యక్తిగత వేడుకలను సమాజానికి ఉపయోగపడే విధంగా మార్చడం ద్వారా వినోద్ నాయక్ యువతకు ఒక మంచి సందేశాన్ని అందించినట్లైంది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే 143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ కల్లోజీ శ్రీనివాస్, వార్త స్టాఫ్ రిపోర్టర్ శంకర్, దిశ స్టాఫ్ రిపోర్టర్ రాగల్ల ప్రవీణ్ కుమార్, ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ లక్ష్మణ్, ది ఎసెన్షియల్ స్టాఫ్ రిపోర్టర్ సీనియర్ జర్నలిస్టు డా.రామారావు, 6 టీవీ స్టాఫ్ రిపోర్టర్ మాలోత్ అశోక్, తెలంగాణ ఫ్రీడమ్ స్టాఫ్ రిపోర్టర్ రాము నాయక్, వార్త రిపోర్టర్ ప్రతాప్, శివరాం ఆంధ్రప్రభ రిపోర్టర్ రవి, నాగరాజు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులారా ఏప్రిల్ 18న ఛలో హైదరాబాద్ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

### - డాక్టర్ పాలకుర్తి కృష్ణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్

ఖమ్మం మెట్రో ఈవినింగ్ ఏప్రిల్ 16: తెలంగాణ మలిదశ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయడంలో కాలయాపన చేయడం సరైంది కాదని వెంటనే హామీలు అమలు చేసి ఉద్యమ కారులను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ పాలకుర్తి కృష్ణ, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా మీడియా కన్వీనర్ మంద వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు గురువారం స్థానిక బికే బజార్ లో గల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా కార్యాలయం నందు మలిదశ ఉద్యమ కారులు కేళోతు రవిచంద్ర చౌహాన్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఉద్యమ కారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలంతో పాటు నెలకు రూ. 25 వేల పెన్షన్, హెల్త్ కార్డులు, ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు రవాణా సౌకర్యాలు కోసం ఉపయోగ పడే విధంగా ఇస్తాం అని చెప్పి ఇచ్చిన హామీలను రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం మంచి పద్ధతి కాదని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 18న తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులతో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు మారోజు వీరన్న ప్రాంగణం మర్రి కృష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్ తార్నాక నందు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు ఉద్యమ కారుల హక్కుల సాధన కోసం అధిక సంఖ్యలో ఉద్యమ కారులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బహుజన కార్మిక సంఘం తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు తోటపల్లి శ్రీను, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతురాజు రమాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు నిమ్మతోట రోజా, ఖమ్మం నగర అధ్యక్షురాలు బొడ్డు గ్లోరీ, మలిదశ ఉద్యమ కారులు మహిళ నాయకురాలు కొప్పుల నాగమణి, జంగిలి అహల్యారాణి, ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు జి.మరియకుమారీ, ఉద్యమ కారుల ఫోరం పాలేరు నియోజకవర్గం మహిళ కన్వీనర్ కొమ్ములక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు మేడగుర్తి పద్మ వతి, ఉద్యమ కారుల ఫోరం జిల్లా కార్యదర్శి కొమ్ము ఉపేందర్, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పాలేరు ఇంచార్జీ ఎదురుగట్ల చిట్టి మల్లు తదితరులు పాల్గొన్నారు.



### ఆటో డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు: ఇన్స్పెక్టర్ కరుణాకర్



ఖమ్మం మెట్రో ఈవెనింగ్ ఏప్రిల్16:డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ నాలుగోవ రోజు కార్యక్రమంలో భగంగా ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమం టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో వాహనాల డ్రైవర్లకు,పోలీస్ సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాద నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కారేపల్లి, మెట్రో ఈవివెనింగ్ ఏప్రిల్ 16 :రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, అవగాహనతో ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు.కారేపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం అరైవ్ అలైవ్ రోడ్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ బైరు గోపితో కలిసి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో ప్రతి ఏట రోడ్డు ప్రమాదాలతో అనేకమంది దుర్మరణం చెందడం బాధాకరమన్నారు..
రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రమని, పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చున్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకే అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం గ్రామ స్థాయిలోకి తీసుకువెళ్తుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ ఉల్లంఘనులపై కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ఈ కార్యక్రమ సందేశాన్ని ప్రతిఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.యువత సినిమాల్లో హీరోల్లాగా వాహనాలను నడుపవద్దని,వాహనాలను నడిపేటప్పుడు తమ భార్యపిల్లలు, తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.రోడ్డు ప్రమాదాలు అందరి కుటుంబాల్లోనూ విషాదాన్ని నింపాయని,ప్రతిఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని సూచించారు.



## హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి

### -అధ్యక్షులు శ్రీకాంత్ శర్మ



మెట్రో న్యూస్( సిద్దిపేట ప్రతినిధి )దేశానికి ఆత్మ హిందూ ధర్మం హిందూ శాస్త్రం మరియు హిందూ సమాజమేనని హిందూ సమ్మేళన ప్రశాంత్ నగర్ కమిటీ అధ్యక్షులు విట్టల శ్రీకాంత్ శర్మ ఉపాధ్యక్షులు జంగం రాజలింగం అన్నారు ఈనెల 25న జరిగేదేశానికి ఆత్మ హిందూ ధర్మం హిందూ శాస్త్రం మరియు హిందూ సమాజమేనని హిందూ సమ్మేళన ప్రశాంత్ నగర్ కమిటీ అధ్యక్షులు విట్టల శ్రీకాంత్ శర్మ ఉపాధ్యక్షులు జంగం రాజలింగం అన్నారు ఈనెల 25న జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమం కరపత్రాన్ని గురువారం ఎన్జీవోస్ కాలనీలోని హనుమాన్ టెంపుల్ వద్ద హిందూ సమ్మేళన కార్యక్రమం యొక్క కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి ప్రతి కుటుంబం కార్యక్రమం లో పాల్గొనాలని ఉన్నారు తిరిగి విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో నేటి కాలమున పరిస్థితుల్లో ఎదురవుతున్న అనేక సవాళ్లను అధిగమించేందుకు హిందువులు ఐక్యతతో ఉండాలని పిలుపునిచ్చారు ధర్మం కర్మ సతనం ఇదే హిందూ సమాజం యొక్క మూల స్తంభాలు హిందూ సమాజం పట్ల గౌరవభావం ఏకాత్మతా భావన స్వధర్మం పట్ల అంకిత భావం సేవాగుణం వంటి వాటిని వికసింప చేసేందుకు ప్రజలందరూ హిందూ సమాజం భాగస్వామ్యం కావాలని కోరారు ఈనెల 25న జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమంలో ముందుగా గోమాత పూజ, హోమం కార్యక్రమం తో పాటు పలువురు వక్తలు హిందూ సమాజం గురించి మాట్లాడుతారని తెలిపారు దాదాపు 3,000 మంది పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్ కనకా రెడ్డి తిరుపతిరెడ్డి బి.ఎన్.రెడ్డి నాగరాజు మధు చంద్రభాను నందు అశోక్ శ్రీహరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు హిందూ సమ్మేళన కార్యక్రమం కరపత్రాన్ని గురువారం ఎన్జీవోస్ కాలనీలోని హనుమాన్ టెంపుల్ వద్ద హిందూ సమ్మేళన కార్యక్రమం యొక్క కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి ప్రతి కుటుంబం కార్యక్రమం లో పాల్గొనాలని ఉన్నారు దాదాపు 3,000 మంది పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్ కనకా రెడ్డి తిరుపతిరెడ్డి బి.ఎన్.రెడ్డి నాగరాజు మధు చంద్రభాను నందు అశోక్ శ్రీహరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



మెట్రో న్యూస్,నారాయణఖేడ్: నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద శంకరంపేటకు చెందిన దాది గారి విజయలక్ష్మికి రూ. 60,000/-లు,అలీఖాన్ పల్లి గ్రామానికి చెందిన విశ్లావత్ చాశీద్లీబాయిలకు రూ, 20,500 ల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను గురువారం ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ తన గృహంలో లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ ఆదేశాల మేరకు చెక్కులను పంపిణి చేయడం జరిగింది అన్నారు కార్యక్రమంలో మొయినొద్దీన్,శివ కుమార్,రషీద్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే పరిష్కారం

### - వేసవిలో తాగునీటి సమస్య రాకుండా పరిష్కరించాలి

### - డిఆర్ డిఏ పిడీ శ్రీనివాస్ రావు

### - నర్సాపూర్ రైతు వేదికలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ పై అవగాహన సదస్సు



మెట్రో న్యూస్ నర్సాపూర్ :గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వస్తే తద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని, అదేవిధంగా ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని డిఆర్ డీఏ పీడీ శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం నర్సాపూర్ లోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై మండల స్థాయిలో సర్పంచులకు, కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మండల తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, సీఐ జాన్ రెడ్డి ,ఎంఈఓ తారా సింగ్ ,ఏవో దీపిక, ఐకెపి ఏపిఎం సంగమేశ్వర్, విద్యుత్ ఏఈ రాశీమ్మూర్తి ,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు డిఆర్డిఏ పిడి శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో దోమల నివారణకు గాను మురుగు కాలువల పరిశుభ్రత చేయాలని, అదేవిధంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అందుకు తొంబై వేల బిల్లు వస్తుందని ఆయన తెలిపారు. అర్హులైన లబ్దిదారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనందున ఇల్లు నిర్మించుకునేలా అధికారులు చూడాలన్నారు. అదేవిధంగా ప్రైమరీ స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అల్పాహార పథకం జూన్ 2న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించాలన్నారు. అంతేగాక ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

### -టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

### -అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు

### -జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో ఏప్రిల్ 16:ప్రజాపాలనఉప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కంది మండలంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి నూతన పథకాలపై అవగాహన కల్పించారు. కొందరు లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలను వెల్లడిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ… రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులకు రైతు భరోసాతో పాటు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ… మార్చి 6 నుంచి ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే శానిటేషన్, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించామని, ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ వారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో పోలీస్ శాఖతో కలిసి రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడటం సర్పంచుల బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో సివిల్ సప్లై స్ ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ జరుగుతోందని, ఇప్పటికే 80 శాతం ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, అందుకు సర్పంచులు, ఎస్.హెచ్.జి మహిళలు సహకరించాలని కోరారు. ఈజీఎస్ కింద చేపట్టిన పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్, గ్రామపంచాయతీ, అంగన్వాడి కొత్త భవనాల పనులు వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసేలా ఆయా సర్పంచులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐసి జిఎం తుల్జా నాయక్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ రవికుమార్, ఎంపీఓ మహేందర్ రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల సమాఖ్య ప్రతినిధులు, మహిళలు, రైతులు, మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిపరుల కొమ్ముకాస్తున్న హత్నూర తహశీల్దార్

మెట్రో న్యూస్ హత్నూర ప్రభుత్వ భూములు కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు పరిశ్రమల యాజమాన్యాలతో కుమ్మక్కై భూములను ధారాదత్తం చేస్తున్నారని హత్నూర బీజేపీ మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ ఆరోపించారు. గురువారం దౌల్తాబాద్ లో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా హత్నూర బోర్పట్ల గ్రామంలో ప్రాథమిక సహకార సంఘానికి కేటాయించిన 2 ఎకరాల ప్రభుత్వ భూమిలో అరబిందో తేరేనియం కంపెనీ వారి సరిహద్దు గోడను కూల్చి సహకార సంఘము భూమిలో అక్రమంగా దాదాపు 10



పిల్లర్స్ తో భారీ భవనం కట్టే ప్రయత్నం చేస్తుందని సహకార సంఘ సి.ఓ శ్రీనివాస్ కు స్థానిక యువకులు బిజెపి నాయకులు హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి కి తహశీల్దార్ ఫర్విన్ షేక్ కు ఫిర్యాదు చేయడానికి వెళితే మా పైనే కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదని వారు దుయ్యపట్టారు. గతంలో బోర్పట్ల నేరేటి కుంటలో కట్టిన ఎమ్ బ్లాక్ ను సర్వే చేయడంలో తహశీల్దార్ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. స్థానిక బోర్పట్ల సర్పంచ్ అక్రమాలకు పాల్పడితే ఊరుకోబోమని తెలిజేశారు. ఏది ఏమైనా ప్రభుత్వ అధికారులు పరిశ్రమ యజమాన్యాలకు తొత్తులుగా మారకుండా ప్రభుత్వ భూమిని కాపాడాలని లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బోర్పట్ల నాయకులు తలారి మల్లేష్, పాటిమీది శ్రీశైలం, రాకేష్, నరేష్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం మండల సభల ప్రధాన ఉద్దేశం

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




మెట్రో న్యూస్ కొల్చారం: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెదక్ జిల్లా కొల్చారం మండలం లో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మండల సమావేశంలో లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపించాలని సూచించారు.గ్రామ స్థాయిలో ఎదురవుతున్న తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలపై రైతులకు ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసాచారి, ప్రత్యేక అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా బేగం, ఎస్సై మొయినుద్దీన్, సర్పంచ్ దేవన్నగారి శేఖర్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# వాక్సెన్ యూనివర్సిటీలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు

### -ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్

### -ట్రాఫిక్ నియమాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ మెలకువలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్




మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నాలుగో రోజు (ఏప్రిల్ 16) వాక్సెన్ యూనివర్సిటీ, సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ హాజరైనట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ… రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే ఉద్దేశంతో వారం రోజుల పాటు "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ… రోడ్డు ప్రమాదాలకు ఎవరూ అతీతులు కాదని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

### -మెదక్ ఆసుపత్రికి నిధులు

### -3.17 కోట్ల నిధుల మంజూరు

### -అందరికీ విద్యా, వైద్యం

### -మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజ్



మెట్రో న్యూస్ మెదక్:అందరికీ విద్య వైద్యం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కృషితో మెదక్ జిల్లా ఆసుపత్రికి 3 కోట్ల 17 లక్షల 80 వేల 927 రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. వీటితో ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు కొనుగోలు, మౌలిక వసతుల కల్పన చేనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి మునుపెన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్లు గంట సంపత్, హరిత, మన్సూర్ నాయకులు భూపతి, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి మహిళా మృతి

### తిరుమల ఆసుపత్రికి అన్ని అనుమతులు ఉన్నాయా లేవా



మెట్రో న్యూస్/ అమీన్పూర్ జిహెచ్ఎంసికడుపు నొప్పితో వచ్చిన యువతి ఆపరేషన్ వికటించి మృతికడుపునొప్పితో ఆసుపత్రికి వెళ్లిన మహిళ కొద్దిసేపటికి మృతి చెందింది వైద్యులు ఆపరేషన్ చేసే ప్రయత్నంలో విఫలం అవ్వడంతోనే యువతి చనిపోయిందని ఆమె కుటుంబ సభ్యులు బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు అమీన్పూర్ లోని తిరుమల ఆసుపత్రిలో ఈ ఘటన జరిగింది ఈ క్రమంలోనే ఉద్రిక్త వాతావరణం నెలకొంది వివరాల్లోకి వెళితే అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీకి చెందిన హారిక 28 కడుపునొప్పితో గురువారం నాడు తిరుమల ఆస్పత్రిలో చేరింది వైద్యులు ఆమెకు పరీక్షలు చేయగా ఆపరేషన్ చేయాలని సూచించినట్లు కుటుంబ సభ్యులకు తెలిపారు రాత్రి 9 గంటలకు హారికను ఆపరేషన్కు తీసుకెళ్లగా కొద్దిసేపటికి క్రితమే ఆమె మరణించినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు వైద్యం వికటించడంతో నే హారిక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు హారిక మృతితో ఆమె కుటుంబ సభ్యులు బంధువులు అసుపత్రి ఎదుట ఆందోళన చేశారు ఇటీవల మరో వ్యక్తి కూడా వైద్యం వికటించడంతో మరణించగా డబ్బులు ఇచ్చి సెటిల్మెంట్ చేసినట్లు వారు ఆరోపించారు హారిక మృతిపై విచారణ జరిపి వైద్యం సక్రమంగా చేయకుండా ఆపరేషన్ చేసిన వైద్యులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు కడుపునొప్పి సర్జరీ ఎందుకు చేశారని ప్రశ్నించారు ఆందోళన తీవ్రం కావడంతో పోలీసు లు ఆస్పత్రి వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు విచారణ జరిపి న్యాయం చేసే వరకు ఊరుకో బావని కుటుంబ సభ్యులు ధర్నా చేశారు

## బాలికలందరు వ్యాక్సిన్ వేయించుకోవాలి



**మెట్రోన్యూస్,ఇబ్రహీంపట్నం:** మున్సిపల్ కేంద్రంలోని ఇబ్రహీంపట్నం ప్రభుత్వాసుపత్రిలో గురువారం హెచ్ పి వి వ్యాక్సినేషన్ను ప్రభుత్వ కేజీబీవీ పాఠశాల బాలికలకు డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రసన్న లక్ష్మి రెడ్డి అధ్యర్యంలో విద్యార్థినులకు క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వ ఆసుపత్రి పీపీ యూనిట్ సిబ్బంది వాక్సిన్ ను అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడుతూ నేడు ఇబ్రహీంపట్నంలోని 22 మంది కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. ఈ రోజుల్లో మహిళల్లో క్యాన్సర్ వ్యాధి తీవ్రత ఎక్కువగా నమోదవుతుందని, అలాంటి ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి ప్రభాలకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన అద్భుతమైన పథకం హెచ్ పి వి వ్యాక్సినేషన్ తప్పని సరిగా 14 సంవత్సరాలు నిండిన బాలికలకు క్యాన్సర్ వ్యాధి రాకుండా హెచ్ పి వి వ్యాక్సిన్ ను తీసుకునేందుకు అర్హులు. 14 నుండి 15 ఏండ్ల మధ్య వయసు ఉన్న బాలికలు మాత్రమే ఈ వ్యాక్సిన్ తీసుకునేందుకు అర్హులని, ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ తీసుకొని క్యాన్సర్ వ్యాధి భవిష్యత్తులో రాకుండా జాగ్రత్త పడాలని బాలికలందరికీ సూచించారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**మెట్రో న్యూస్,ఇబ్రహీంపట్నం:** 40 ఏండ్ల అనంతరం అక్రమ కేసులలో పోలీస్ స్టేషన్ కు వచ్చానని, బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఏస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరిని కిడ్నప్ చేసామంటూ తప్పుడు ఆరోపణలతో కేసు నమోదు చేయడం, ఈ కేసు హైకోర్టులో విచారణ ఉండటంతో కోర్టు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బిఆర్ఏస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సరెండర్ అయి అనంతరం జామిన్ సమర్పించి బయటకు వచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి మెజారిటి సీట్లు కైవసం చేసుకోలేనప్పటికి చైర్మన్ పీఠం కైవసం చేసుకోవాలన్నా దురుదేశంతో మా పై తప్పుడు ఆరుపణలు చేస్తూ, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మెజారిటీ ఉన్న బిఆర్ ఏస్ పార్టీ చైర్మన్ పీఠం దక్కిచుకుందని ప్రజలు అభివృద్ధి, న్యాయం వైపే మొగ్గు చూపరని, మా పై గానీ బిఆర్ఏస్ పార్టీ కార్యకర్తలపై ఏలాంటి తప్పుడు కేసులు పెట్టిన న్యాయంకోసం ఎంతవరకైనాపోరాటంచేస్తామని అన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

**మెట్రోన్యూస్,ఇబ్రహీంపట్నం:** తెలంగాణ నుండి కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై గురువారం ఉదయం పార్లమెంట్లో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డిని తెలంగాణ భవన్ లో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# ఎండ తీవ్రతకు తగు జాగ్రతలకు ముందస్తు చర్యలు

**- రైల్వే స్టేషన్ ప్రాంతాలలో ప్రత్యేక చలివేంద్రాలు**

**- వృద్ధులు పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్, మెట్రో న్యూస్:వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా అధికారులతో వేసవి తీవ్రత (హీట్వేవ్) నేపథ్యంలో కలెక్టర్ సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రత (హీట్వేవ్) దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, డి ఆర్ డి ఏ, ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్, విద్యుత్, ఆరోగ్య శాఖా, శిశు సంక్షేమ శాఖ , అగ్ని మాపక శాఖ , అటవీ శాఖ, గ్రౌండ్ వాటర్, మిషన్ బగీరథ శాఖ ల వారిగా సమీక్షించారు. వేసవి కాలంలో మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసర పరిస్థితులు లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. బయటకు వెళ్లే సందర్భంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తలపై గుడ్డ లేదా టోపీ ధరించాలని తెలిపారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, పండ్లరసాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. హీట్వేవ్ ప్రభావం వల్ల అలసట, తలనొప్పి, వాంతులు, చెమటలు ఎక్కువగా పట్టటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లాలని సూచించారు. కూలీలు, కార్మికులు ఉదయం సాయంత్రం సమయాల్లోనే పనులు నిర్వహించుకోవాలని, సంబంధిత అధికారి తగిన చర్యలు తీసుకోవాలని , బస్టాండ్ , రైల్వే స్టేషన్ల దగ్గర చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, పశువులకు తగిన నీరు, నీడ కల్పించాలని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో షెడ్డు , తాగునీరు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారికి సూచించారు. జిల్లా లో ఎండ తీవ్రత వలన ఏ సమస్య ఏర్పడిన తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 08416-235291 కు ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఫోన్ చేయాలనీ తెలిపారు. సమావేశములో అదనపు కలెక్టర్లు ఉమా శంకర్ ప్రసాద్, వెంకటా చారి , డి ఆర్ డి ఏ, శ్రీనివాస్, డి పి ఓ జయసుధ ,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి, ఏ ఇ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# సిఎం చిత్రపటానికి బొర్రా జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**కుత్బుల్లాపూర్, మెట్రోన్యూస్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్లను రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వర్గంగా అధికారికంగా ప్రకటించిన నిర్ణయానికి రాష్ట్రవ్యాప్తంగా స్వాగతం వెల్లువెత్తుతోంది. ఈ సందర్భంగా గురువారం కోకాపేటలోని ముదిరాజ్ ఆత్మగౌరవ భవన స్థల ప్రాంగణంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జ్యోతిబా పూలే, రాహుల్ గాంధీ చిత్రపటాలకు కూడా పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముదిరాజ్ సమాజానికి చెందిన నాయకులు, ప్రముఖులు, పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... కులగణన ద్వారా ముదిరాజ్ సమాజ స్థాయిని స్పష్టంగా గుర్తించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రకటన కేవలం గణాంకాల పరిమితిలోనే కాకుండా, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సామాజిక గుర్తింపుకు నాంది పలికిందన్నారు. కులగణన ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ గౌడ్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి కృషి వల్లే ముదిరాజ్ సమాజం గర్వంగా తలెత్తుకునే స్థాయికి చేరుకుందని తెలిపారు. ముదిరాజ్ సమాజం ఐక్యంగా ముందుకు సాగితే విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా ప్రభుత్వం త్వరలో శుభవార్త అందిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి. వెంకటేష్ ముదిరాజ్, జగన్మోహన్ ముదిరాజ్ (మాజీ ఐఏఎస్),



తలారి మల్లేష్ ముదిరాజ్, చొప్పరి శంకర్ ముదిరాజ్, పిట్ల మోహన్ ముదిరాజ్, బలరాం ముదిరాజ్ పాల్గొన్నారు. ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు, కులస్థులు పెద్ద సంఖ్యలో హాజరైకార్యక్రమాన్నివిజయవంతం చేశారు.

# 9 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత....కేసు నమోదు

**- సీఐ వేణుగోపాల్..**

**మాడ్గుల** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సిఐ వేణు గోపాల్ హెచ్చరించారు. గురువారం ఉదయము 6.00 గంటలకు మాడ్గుల్ పోలీసు సిబ్బంది నర్సంపల్లి గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గ్రామ శివారులో రోడ్ పక్కన ఒక వ్యక్తి నిలబడి ఉండి పోలీసు వాహనము చూసి అనుమానాస్పదముగా ఉండగా పోలీసు వారు పెట్రో మొబైల్ను అతని పక్కన ఆపి చూడగా అతనికి పక్కన కొద్ది దూరములో కొన్ని మూటలు కనిపించినవి. పోలీసు వారిని చూసి అతను అట్టి మూటలు వదిలిపెట్టి పారిపోయినాడు. వాళ్ళు కిందికి దిగి మూటలు చూడగా అవి ప్రభుత్వము సరఫరా చేయుచున్న రేషన్ బియ్యము గా గుర్తించినారు. వెంటనే అక్కడే ఉన్న చుట్టుపక్కల వ్యక్తులను అట్టి బియ్యము వదిలిపెట్టి పారిపోయిన వ్యక్తి గురించి ఆరా తీయగా అతని పేరు నేనావత్ శంకర్ తండ్రి వెంకట్రామ్, వయసు: అందజా 40 సం.లు., నివాసం: గ్రా. మాన్య తండా నర్సంపల్లి అని తెలిసినది. తదుపరి ఇద్దరు పంచుల సమక్షములో అట్టి బియ్యమును సీజ్ చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. ప్రభుత్వము సరఫరా చేయుచున్న రేషన్ బియ్యమును అక్రమముగా నిల్వ చేసి,తన స్వంత లాభానికి అమ్ముకుంటున్న నేనావత్ శంకర్ పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాము. ఇట్టి బియ్యము ప్రభుత్వము సరఫరా చేయు సంచులలో



వుండడంతో అట్టి బస్తాలపై విచారణ చేసి అట్టి రేషన్ షాప్ పై తగు చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా సివిల్ సప్లై అధికారికి సమాచారం అందజేసినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు.

## వైభవంగా హనుమాన్, బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు



**పరిగి,మెట్రో న్యూస్:** దోమ మండలం బొంపల్లి గ్రామంలో హనుమాన్, బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మనివర్ధన్, అనంత కృష్ణమూర్తి, లక్ష్మీనర్సింంహా,శ్రీకాంత్ ఆధ్వర్యంలో నాల్గొవ వార్షికోత్సవం సందర్భంగా హనుమంతుడికి చందనం, అభిషేకం, నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నైవేద్యాలను సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



**మెట్రో న్యూస్, కేపీహెచ్బీ కాలనీ :** మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజుకాలనీ కమ్యూనిటీ హాల్లో మహి ళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే కృష్ణారావు గురువారం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిక్షణ అందిస్తున్న ఖార్డు సంస్థ అధినేత సుమన్ మల్లాది దంపతులను అభినందించారు. మహిళలు ఈ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించి ముందుకు వెళ్లాలని సూచించారు. మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ దేశానికి మంచి పేరు తీసుకురావడమే కాకుండా ప్రపంచ స్థాయిలో తమ సత్తా చాటుతున్నారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్నానంతరం ప్రశంసాపత్రంతోపాటు ఉచితంగా కుట్టు మిషన్ లను అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి




**మెట్రోన్యూస్,ఇబ్రహీంపట్నం** :గురువారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయం వద్ద 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం మార్కెట్ కమిటీ చైర్మన్ కే.గుర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో శ్రీమతి ప్రమీల సమక్షంలో సమావేశం నిర్వహించగా ఇందులో వివిధ శాఖల అధికారులు, అనధికారులు,సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు వివిధ సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించి సీఎం సందేశం చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు తమ పనితీరులను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రమీల నాయక్, ఎంఆర్ఓ సునీత రెడ్డి,ఎంఈఓ హిర్య నాయక్,వ్యవసాయధికారి విద్యాదరి సూపరిండెంట్ జంగయ్య,పంచాయతీ రాజ్ ఏఈ అధికారి ఉస్మాన్ సర్పంచ్లు వంగేటి తిరుమలరెడ్డి,బోసుపల్లి వాణి నంద కుమార్,కాలే గణేష్, అచ్చన శ్రీశైలం పలువురు ప్రజాప్రతినిధి నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పనితీరులో మార్పు ఎక్కడ ?

**డొమెస్టిక్ అనుమతులతో ఓ.సి. జారీ.. కట్ చేస్తే కమర్షియల్ భవనంలోకి ఎంట్రీ**

**మెట్రో న్యూస్, హయత్ నగర్:** హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని సర్వే నెంబర్ 11, ప్లాట్ నెంబర్ 9, నాలుగు అంతస్తులకు డొమెస్టిక్తో కూడిన భవన నిర్మాణ అనుమతులు తీసుకున్నారు. తీసుకున్న అనుమతుల మేరకు నిర్మాణం పూర్తి చేసారు.. అనంతరం ఎల్.బి. నగర్ జోనల్ కార్యాలయం నుండి ఓ.సి.( ఆక్యుపెన్సి సర్టిఫికెట్) దరఖాస్తు చేసుకున్నారు... అధికారుల పరిశీలించి ఓ.సి.జారీ చేసారు.. ఇక్కడి వరకు బాగానే ఉంది కానీ కట్ చేస్తే డొమెస్టిక్ అనుమతులతో ఓ.సి. జారీ అనంతరం ఇప్పుడు కమర్షియల్ భవనం లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. ఇలా డొమెస్టిక్ అనుమతులతో ఓ.సి.లు జారీ చేయడం అలా కమర్షియల్ భవనంగా మార్చడం ఇక్కడ సర్వసాధారణంగా మారిపోయింది.. ఇలా ప్రభుత్వ నియమ, నిబంధనలు తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా అక్రమ భవనాలు నిర్మిస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని గండి కొడుతూ.. విధుల పట్ల తమ బాధ్యతను మరిచి , అక్రమార్కుల కొమ్ముకాసున్నారు... నిబంధన ఉల్లంఘించిన అక్రమార్కుల పట్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటే..కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్టు... కొన్ని భవన నిర్మాణాలను సీజ్ చేస్తే, లేదా జారీ చేసిన ఓ.సి.లను రద్దు చేస్తే సమాజంలో కొంతమేర మార్పు వస్తుందని...అధికారులు ప్రజలు కట్టిన పన్నులతో జీతం తీసుకుంటూ.. కనీసం కొన్ని సందర్భాలలోనైనా నిజాయితీ నిబద్ధతతో విధులు నిర్వహించి చట్టం ఎవరు చుట్టం కాదని నిరూపించాల్సిన సందర్భం ఇప్పుడు ఉందని, అధికారులు గుర్తుంచుకోవాలి... నేటి అధికారుల పనితీరు... సమాజంలో నిజాయితీ, నిబద్ధత, విధుల పట్ల బాధ్యత వంటి అంశాలపై అవగాహన సదస్సులు , పాఠ్యాంశాలలో చేర్చే




రోజులు రాబోతున్నాయి... మరి ఈ అక్రమ నిర్మాణం పై అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకుంటారా...మీడియాలో అక్రమ అక్రమ నిర్మాణాలపై కథనాలు షరా, మామూలే అని లైట్ తీసుకుంటారో మరో కథనంతో మీ ముందుకు....

# అగ్నిమాపక వారోత్సవాలు.. 14 నుంచి 20 వరకు

**మెట్రో న్యూస్, హయత్ నగర్:** తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ & ఎమర్జెన్సీ సర్వీసెస్ విభాగం ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు తెలియజేయడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. 1944 ఏప్రిల్ 14న ముంబై డాక్ యార్డ్లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో ప్రాణత్యాగం చేసిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఈ వారోత్సవాలు నిర్వ హించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో హయత్ నగర్ అగ్నిమాపక సిబ్బంది సేవలను గౌరవిస్తూ పలు కార్యక్రమాలు చేపడతామని ఇందులో భాగంగా వనస్థలిపురం హరిహర ఎంక్లేవ్ లో కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే ఈ వారంలో విద్యాసంస్థలు, కార్యాలయాలు, కాలనీలు ప్రజా ప్రదేశాల్లో అవగాహన ర్యాలీలు, డెమో కార్యక్రమాలు, అగ్ని ప్రమాదాల నివారణపై శిక్షణ శిబిరాలు నిర్వ హించనున్నారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, ఎలా తప్పించుకోవాలి అనే అంశాలపై ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలను అగ్ని మాపక అధికారి ఎం యాదగిరిఅధికారులతో కలిసి వివరించారు. ము ఖ్యంగా




గ్యాస్ లీకేజీ, విద్యుత్ లోపాలు, నిర్లక్ష్యంగా మంటల వినియోగం వంటి కారణాల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలి పారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండి, భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక సేవలను సంప్రదించడానికి 101 నంబర్కు కాల్ చేయాలని అధికారులు సూచించారు. ప్రజల సహకారం ఉంటే అగ్ని ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వారు పేర్కొన్నారు.

# జగన్ మోహన్‌రెడ్డి సర్.. ఇవేం రాక్షస చేష్టలు? లోకేశ్



అమరావతి దేశ రక్షణకు అధునాతన బోట్లు తయారు చేసే కంపెనీ రాష్ట్రానికి వస్తే స్వాగతించాల్సింది పోయి.. తరిమేస్తానని జగన్ అనడమేంటని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఇదేం రాక్షస మనస్తత్వమని అన్నారు. మత్స్యకారుల పిల్లలకు ఉద్యోగాలు వస్తాయంటే. ఆనందించాల్సింది పోయి, అడ్డుకుంటాననడం ముమ్మాటికీ సైకోయిజమేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఃఃతల్లిని తరిమేసి, చెల్లిని గెంటేసిన జగన్కు దైవం అంటే భక్తి లేదు. దేశం అంటే ద్వేషం. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఉద్యోగాలు వస్తున్నాయంటే దోపిడీ అని గగ్గోలు పెడుతున్నారు. నిలువెల్లా స్వార్థం, మనసంతా విధ్వంసం నిండి ఉన్నాయి. అమరావతిని మార్చేస్తాం.. కట్టినవన్నీ కూల్చేసి, కంపెనీలన్నీ వెళ్లగొడతామంటున్నారు. జగన్ మోహన్‌రెడ్డి సర్.. ఇవేం రాక్షస చేష్టలు? అని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నారీశక్తికి పట్టం



ప్రస్తుత చట్టం ప్రకారం 2034 నుంచి మాత్రమే మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి వీలవు తుంది. అందుకే తక్షణమే 2029 నుంచి మహిళా రిజర్వే షన్లు అమలు చేసేందుకు వీలుగా నారీ శక్తి వందన్ అధినయమ్కు రాజ్యాంగ సవరణ చేసేందుకుగురువారం ముహూర్తంగా నిర్ణయించారు. భారతీయ మహిళలకు అన్ని అంశాల్లోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు వీలుగా రాజ్యాంగ సవరణ చేయగలిగితే 2029 నుంచి మహిళ లకు అసెంబ్లీ, లోక్సభ సీట్లలో 33శాతం వారికి దక్కు తాయి. వీటి కోసమే ప్రత్యేకించి మూడు రోజుల పాటు పార్లమెంటు సమావేశాలు నిర్వహించేందుకు ప్రధాని కంకణం కట్టుకున్నారు. లోక్సభ స్థానాలు 816కు పెంచ గలిగితే వాటిల్లో మహిళల వాటాగా 273 స్థానాలు రిజర్వు అవుతాయి. ఇంతదాక రాజకీయ వారసత్వమున్న కుటుం బాల్లోని మహిళలకే అరకొరగా సీట్లు దక్కుతుండేవి. ఈ సారి రాజకీయేతర కుటుంబాలలోని మహిళలకు కూడా ప్రజాసేవ చేసే అవకాశం లభిస్తుంది. ఇది రాజకీయాల్లో మేలు మలుపు. ఇదే సందర్భంలో పనిలోపనిగా లోక్సభ స్థానాల రిజర్వేషన్ల బిల్లు కూడా ప్రవేశపెట్టడం వలన మహిళల భాగస్వామ్యం బాగా పెరుగుతుంది.

ఏపార్టీకి అభ్యంతరం లేదు ఇప్పటికే దేశవ్యాప్తంగా 14లక్షల మందికిపైగా మహిళలు స్థానిక పాలనలో తర్ఫీదు పొందారు. 21 రాష్ట్రాల్లోని పంచాయతీల్లో మహిళల భాగస్వామ్యం దాదాపు 50 శాతానికి చేరుకుందన్న సమాచారం ఉంది. 2023లోనే పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు అందరూ ఆమోదించినా అమలు వరకూ చేరుకోలేదు. అంతక్రితం కాదనుకున్న రాజకీయ పార్టీల్లో కూడాసానుకూలత ఏర్ప డినందునే ఆ బిల్లు పాస్ అయింది. దానికిప్పుడు రాజ్య సభలో కూడా సంపూర్ణ సానుకూలత సాధించి బిల్లుపాస్ అయ్యే స్థాయికి చేరుకుంది. మహిళా బిల్లు విషయంలో ఇప్పుడు ఏపార్టీకి అభ్యంతరం లేదు. ఈచట్టం అమలుపై అన్ని విపక్ష పార్టీలతో సమగ్ర చర్చ నిర్వహించే విషయం లో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ఏ మాత్రం ఆసక్తి లేదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆరోపిస్తు న్నారు. అయితే తమ నేతృత్వంలోనే మహిళలకు అగ్ర తాంబూలం లభిస్తోందని చెప్పుకోవాలనే తపనతో భార తీయ జనతా పార్టీదేశవ్యాప్తంగా అన్నిప్రాంతాల్లో మహిళా సదస్సులు నిర్వహించ తలపెట్టింది. ఏప్రిల్ 16 నుంచి మూడు రోజులపాటు జరిగే పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు చట్టరూపం దాల్చుతుంది.

# చట్టసభల్లో మహిళా రిజర్వేషన్

## మంత్రి సవిత హర్షం



ఈ బిల్లు మహిళల సాధికారతకు మరియు దేశాభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని మంత్రి అభిప్రాయ పడ్డారు. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల వారి సమస్యలు నేరుగా చర్చకు వస్తాయని ఆమె తెలిపారు. మహిళలు నిర్ణయాత్మక శక్తులుగా ఎదిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని, ఈ బిల్లు ఆ దిశగా ఒక బలమైన అడుగు అని సవిత పేర్కొన్నారు.

వికసిత్ భారత్ నిర్మాణానికి బలమైన పునాది రాబోయే కాలంలో వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ మహిళా బిల్లు ఒక మంచి పునాదిగా మారుతుందని మంత్రి వెల్లడించారు. దేశ భవిష్యత్తును మార్చడంలో మహిళల పాత్ర కీలకమని, ఈ రిజర్వేషన్లు వారికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని చెప్పారు. అభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించడంలో మహిళలు పురుషులతో సమానంగా ముందుకు సాగుతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.



# దుర్గమ్మ ఆలయంలో హుండీల ద్వారా రు.2 కోట్ల 68 లక్షలు

శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో భక్తులు శ్రీ అమ్మవారికి హుండీల ద్వారా రు.2కోట్ల 68 లక్షల 48వేల 521ల భారతీయ నగదుతో పాటు 249 యుఎస్ఎ డాలర్లు, 45 యూరోలు, 7 మలేషియన్ రింగేట్స్, 34 సింగపూర్ డాలర్స్, 130 యుఎఇ దిర్హామ్స్, 1.25 కువైట్ దినార్లు, 221 సౌదీ రియాల్స్, 20 న్యూజిలాండ్ డాలర్స్.

పోటెత్తిన విదేశీ కరెన్సీ 60 ఆస్ట్రేలియా డాలర్స్, 35 ఇంగ్లండ్ పౌండ్స్, 180 థాయిలాండ్ (బిఎహెచ్ టి), 200 ఒమన్ బైసాలు, 11 కతార్ రియాల్స్, 430 గ్రాముల బంగారం, 2కెజిల 755 గ్రాముల వెండి కానుకలుగా సమర్పించారని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. బుధవారం జరిగిన హుండీలెక్కింపులను ఆయన చైర్మన్ బొర్రా రాధాకృష్ణ పర్యవేక్షించారు.

# లోక్ సభ సీట్ల పునర్విభజనపై చంద్రబాబుకు రేవంత్ రెడ్డి లేఖ

సమాఖ్య స్ఫూర్తిని కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా దక్షిణాది రాష్ట్రాలన్నీ ఒకే తాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన ఈ లేఖల ద్వారా స్పష్టం చేశారు. ప్రస్తుత లెక్కల ప్రకారం ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా పెరగడం, దక్షిణాదిలో జనాభా నియంత్రణ విజయవంతంగా అమలు కావడం రాజకీయంగా మనకు శాపంగా మారుతోందని విశ్లేషకులు చెబుతున్నారనే విషయం పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

రాజకీయ ప్రాతినిధ్యంలో శిక్ష విధిస్తున్నట్లుగా ఉందన్న రేవంత్ లోక్సభ స్థానాలను 543 నుండి 850కి పెంచితే, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల సీట్లు 80 నుంచి ఏకంగా 120కి పెరిగే అవకాశం ఉండగా, దక్షిణాది రాష్ట్రాల వాటా ఆ నిష్పత్తిలో పెరగదు. అంటే, దేశాభివృద్ధికి భారీగా పన్నులు చెల్లిస్తూ, విద్యా, వైద్య రంగాల్లో పురోగతి సాధించినందుకు గాను దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాతినిధ్యంలో శిక్ష విధిస్తున్నట్లుగా ఉందని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం సీట్ల సంఖ్య సమస్య మాత్రమే కాదని, దేశ విధాన నిర్ణయాల్లో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం కనుమరుగయ్యే ప్రమాదమని ఆయన నొక్కి చెప్పారు.

పరిష్కారంగా వినూత్నమైన హైబ్రిడ్ మోడల్ ప్రతిపాదన ఈ సంక్లిష్ట సమస్యకు పరిష్కారంగా సీఎం రేవంత్ రెడ్డి ఒక వినూత్నమైన హైబ్రిడ్ మోడల్ ను ప్రతిపాదించారు. కేవలం జనాభానే ప్రాతిపదికగా తీసుకోకుండా, పెరిగే సీట్లలో సగభాగాన్ని మాత్రమే జనాభా ఆధారంగా కేటాయించాలని ఆయన సూచించారు. మిగిలిన సగం సీట్లను ఆయా రాష్ట్రాల ఆర్థిక సహకారం (జీఎస్డిపీ) పన్నుల చెల్లింపు, అక్షరాస్యత మరియు ఇతర అభివృద్ధి సూచికల ఆధారంగా కేటాయించాలని స్పష్టం చేశారు. అప్పుడే బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న రాష్ట్రాలకు న్యాయం జరుగుతుందని, దేశాభివృద్ధిలో పోటీతత్వం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.





# కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం దోపిడీపైనే దృష్టి పెట్టారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. ముఖ్యంగా నేలటూరు గ్రామస్తులు కాలుష్య సమస్యతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గత టీడీపీ ప్రభుత్వమే గుర్తించి గ్రామ తరలింపు ప్రక్రియను మొదలుపెట్టిందని ఆయన వివరించారు. మాదరాజుగూడూరు వద్ద భూమిని సేకరించి ఇళ్ల నిర్మాణాన్ని కూడా



ప్రారంభించామని, అయితే గత ప్రభుత్వం రాజకీయ కక్షతో ఆ పనులను మధ్యలోనే నిలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల కోసం చేపట్టిన ఇళ్ల నిర్మాణం కూడా పునాదుల స్థాయిలోనే ఆగిపోవడం విచారకరమని ఆయన పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, మాదరాజుగూడూరు వద్ద ఇళ్ల నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించామని నేతలు వెల్లడించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలను పూర్తి చేయడానికి ఏపీ జెన్ కో మరియు సెయిల్ సంస్థల నుంచి నిధులు రావాల్సి ఉందని, ఒప్పందం ప్రకారం నిధులు కేటాయిస్తే పనులు వేగంగా పూర్తవుతాయని తెలిపారు. ఫిషింగ్ జెట్టీ నిర్మాణంతో పాటు కాలనీల బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని సోమిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మరియు పలువురు కూటమి నేతలు పాల్గొనగా, గ్రామస్తులు వారికి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు.



# తిరుమల శ్రీవారి సేవలో బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు

వీఐపీ విరామ సమయంలో కుటుంబసభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న సింధుకు టీటీడీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆమెకు వేదాశీర్వచనం చేసి, శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా పీవీ సింధు మాట్లాడుతూ.. స్వామివారిని దర్శించుకోవడం ఎప్పుడూ ఒక గొప్ప అనుభూతిని ఇస్తుందని అన్నారు.

రాబోయే అంతర్జాతీయ టోర్నమెంట్లలో తాను విజయం సాధించాలని వేంకటేశ్వర స్వామిని మొక్కుకున్నట్లు సింధు తెలిపారు. పీవీ సింధు ఆలయం నుంచి తిరిగి వెళ్తున్న సందర్భంగా పలువురు స్వామివారి భక్తులు ఆమెతో ఫోటోలు దిగేందుకు ఉత్సాహం చూపారు.

# బాలయ్యను కలిసిన కేశవరెడ్డి



శింగనమల ఏప్రిల్ 16 తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తనయుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలుగుదేశంపార్టీ నందుఅత్యంత కీలకమైన పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నికైనందున గురువారం అమరావతిలోఆయనను మడకశిర ఎమ్మెల్యే మీా రాజుతోకలిసి అనంతపురం జిల్లా బ్యాంకు చైర్మెన్ ముంటిమడుగు కేశవరెడ్డి. మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కడప డిసిసిబి చైర్మన్.ఎం సూర్య నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

# సోషల్ మీడియా దుర్వినియోగంపై డిజిపి హరీష్ కుమార్ గుప్తా హెచ్చరిక

చట్టవిరుద్ధమైన 4,529 కంటెంట్లను తొలగించామని చెప్పారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకంగా సోషల్ మీడియా మానిటరింగ్ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. వాట్సాప్, ఫేస్బుక్, ఎక్స్, ఇన్స్టాగ్రామ్ వంటి ప్లాట్ఫామ్లపై ఈ బృందాలు నిరంతరం నిఘా ఉంచుతాయని డీజీపీ పేర్కొన్నారు. పదేపదే ఈ తరహా నేరాలకు పాల్పడే వ్యక్తులు, సంఘటిత బృందాలపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని వ్యవస్థీకృత నేరాలకు సంబంధించిన కఠిన చట్టాలను ప్రయోగిస్తామని హెచ్చరించారు. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని ఆయన తేల్చిచెప్పారు.





## ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌లో ప్రత్యేకంగా నిలిచిన ఆర్సీబీ

ఐపీఎల్2026లో నిన్న(బుధవారం) జరిగిన మ్యాచ్ లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పై 5 వికెట్ల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించింది. దీంతో ఈ డిఫెండింగ్ ఛాంపియన్ ఇప్పటి వరకు ఆడిన ఐదు మ్యాచుల్లో నాలుగింట్లో విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అదరగొడుతూ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. ఎల్ఎస్‌జీ మ్యాచ్‌లో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన చేసిన జోష్ హేజిల్‌వుడ్‌ను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఈ క్రమంలో ఓ ఆసక్తికర అంశం బయటపడింది. మరి.. ఆ వివరాలు ఏమిటో చూద్దాం..



ఈ సీజన్‌లో ఆర్సీబీ తరఫున నాలుగు మ్యాచుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్న ప్లేయర్లంతా విదేశీ క్రికెటర్లే కావడం గమనార్హం. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై జాకబ్ డఫీ (న్యూజిలాండ్), చెన్నై సూపర్ కింగ్స్‌పై టిమ్ డేవిడ్ (ఆస్ట్రేలియా), ముంబై ఇండియన్స్‌పై ఫిల్ సాల్ట్ (ఇంగ్లాండ్, లఖ్‌నవూపై జోష్ హేజిల్‌వుడ్ (ఆస్ట్రేలియా)లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్నారు. ఇక్కడ మరో విశేషం ఏమిటంటే.. 2025 నుంచి బెంగళూరు తరఫున 10 మంది వేరువేరు ఆటగాళ్లు ఈ అవార్డులను అందుకొన్నారు. ఐపీఎల్‌లో మరే జట్టులోనూ ఇలాంటిది చోటుచేసుకోలేదు.

ఇక లఖ్‌నవూ మ్యాచ్‌లో జోష్ హేజిల్‌వుడ్ చక్కడ బౌలింగ్ వేశాడు. నాలుగు ఓవర్ల కోటాలో 20 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీశాడు. ప్లేయర్ ఆఫ్ ది అవార్డు అందుకున్న సందర్భంగా జోష్ మాట్లాడుతూ.. వరుసగా తాము నాలుగు మ్యాచులు గెలిచామని, వారి షెడ్యూల్ కూడా బాగుందని తెలిపాడు. అలానే ముమ్ముందూ ఇదే వ్యూహం కొనసాగిస్తామని అనుకుంటున్నామని జోష్ తెలిపాడు.

## వద్దు.. బుడ్డోడిని ఇప్పుడే టీమిండియాలోకి తీసుకురావద్దు స్టార్ క్రికెటర్



వైభవ్ సూర్యవంశీ ప్రతిభను ఆరోన్ ఫించ్ కొనియాడాడు. వైభవ్ సూర్యవంశీని ఓ అద్భుతమైన సూపర్ స్టార్‌గా అభివర్ణించాడు. అయితే అతడిని జట్టులోకి తీసుకునే విషయంలో తొందరపడకూడదని హితవు పలికాడు. ఆ కుర్రాడిని ప్రశాంతంగా ఆడుకోనివ్వండి.. ఇప్పుడే అతడిపై అంతర్జాతీయ స్థాయి ఒత్తిడిని మోపకండి. ఆటను నేర్చుకునేందుకు, తనను తాను మెరుగుపరుచుకునేందుకు అతడికి సమయం ఇవ్వాలిః అని ఫించ్ పేర్కొన్నాడు. వైభవ్ చాలా వేగంగా విషయాలను నేర్చుకుంటాడని, ప్రతి మ్యాచ్‌కు కొత్త ప్రణాళికలతో రావడం వైభవ్ సూర్యవంశీ పరిణతికి నిదర్శనమని ప్రశంసించాడు.

వారి వల్లే నేను స్వేచ్ఛగా ఆడుతున్నాను విరాట్ కోహ్లీవారి వల్లే నేను స్వేచ్ఛగా ఆడుతున్నాను విరాట్ కోహ్లీ ఇలా చేస్తే బెటర్ ఆరోన్ ఫించ్ టీమిండియాలో చోటు కల్పించడంపై ఆరోన్ ఫించ్ స్పందిస్తూ.. ప్రస్తుతం భారత జట్టులో నిలకడగా రాణిస్తున్న సీనియర్ ఆటగాళ్లను గౌరవించాలని గుర్తుచేశాడు. భారత్ తరఫున ఆడటం అనేది ప్రపంచంలోనే అత్యంత ఒత్తిడితో కూడుకున్న పని అని, అందుకే వైభవ్‌ను ఇప్పుడే తుది జట్టులోకి తీసుకోకుండా, సీనియర్ల మధ్య ఉండే వాతావరణాన్ని అలవాటు చేసేందుకు ‘స్క్వాడ్‘ (జట్టు)లో భాగంగా ఉంచితే బాగుంటుందని సూచించాడు. ఎవరైనా సీనియర్ ప్లేయర్ గాయపడితే లేదా ఫామ్ కోల్పోతే మాత్రమే వైభవ్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డాడు.

మరోవైపు భారత సెలెక్టర్లు త్వరలో జరగబోయే ఐర్లాండ్ పర్యటన కోసం వైభవ్ సూర్యవంశీని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ పర్యటనకు ఎంపిక చేసిన 35 మంది టీ20 నిపుణుల జాబితాలో వైభవ్ సూర్యవంశీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఒకవేళ ఐర్లాండ్ సిరీస్‌లో అవకాశం రాకపోయినా, జింబాబ్వే పర్యటన లేదా జపాన్‌లో జరిగే ఆసియా క్రీడల ద్వారా వైభవ్‌ను అంతర్జాతీయ వేదికపైకి తీసుకురావాలని బీసీసీఐ యోచిస్తోంది. వైభవ్ ఎంట్రీ ఎప్పుడు ఉంటుందో అన్నది ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో ఆసక్తికరంగా మారింది.



## చెన్నైకి కష్టాల కాలం.. టోర్నీ మొత్తానికి ఖలీల్ దూరం!



చెపాక్ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తూ ఖలీల్ అహ్మద్ గాయపడ్డాడు. తన ఓవర్ వేస్తున్న సమయంలో కుడి కాలు పట్టేయడంతో అతను మైదానంలోనే కుప్పకూలిపోయాడు. తొలుత కండరాలు పట్టేయడమే అనుకున్నా, గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో మైదానం వీడాల్సి వచ్చింది. ఆ ఓవర్‌లోని మిగిలిన ఐదు బంతులను గుర్జప్‌నీత్ సింగ్ పూర్తి చేశాడు.

ఈ విషయాన్ని సీఎస్‌కే ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించింది. “కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కుడి తొడ కండరాల గాయానికి గురైన ఖలీల్ అహ్మద్, ఐపీఎల్ 2026 నుంచి వైదొలిగాడు. అతను త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాం” అని సీఎస్‌కే తమ ‘ఎక్స్’ ఖాతాలో పోస్ట్ చేసింది.

## లక్నో ఓటమి.. ప్రత్యర్థి టీమ్ మెంటార్‌గా మారిన విరాట్ కోహ్లీ



మ్యాచ్ ముగిసిన వెంటనే బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ లక్నో యువ ఆటగాళ్లను కలిసి మాట్లాడారు. 20 ఏళ్ల నమన్ తివారీ విరాట్ కోహ్లీ వద్దకు వెళ్లాడు. నమన్ తివారీతో మాట్లాడుతున్న క్రమంలో ఒక్కసారిగా వంగ కోహ్లీ పాదాలకు నమస్కారం చేశాడు. భారత్‌లో పెద్దల పట్ల గౌరవాన్ని, ఆశీస్సులను కోరుతూ చేసే ఈ సంప్రదాయ పద్ధతిని నమన్ తివారీ అనుసరించడం అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచింది. విరాట్ కోహ్లీ కూడా నమన్ తివారీ చేసిన ఈ పనికి ఒక్కసారిగా షాక్ తిన్నాడు. వెంటనే చిరునవ్వు చిందిస్తూ నమన్‌ను పైకి లేపి అతడిని అభినందించాడు.

యువ క్రికెటర్లకు ఐపీఎల్ అనేది కేవలం ఓ టోర్నమెంట్ మాత్రమే కాదు, కోహ్లీ వంటి మేటి ప్లేయర్ల నుంచి నేర్చుకునే ఓ గొప్ప వేదిక. నమన్ తివారీ గతేడాది అండర్-19 ప్రపంచ కప్‌లో భారత్ తరఫున అద్భుతంగా రాణించాడు. గంటకు 145 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయగల సత్తా ఉన్న ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌ను లక్నో జట్టు గత వేలంలో రూ. 1 కోటికి దక్కించుకుంది. తన రోల్ మోడల్‌ను కలిసిన ఉత్సాహంలో నమన్ ఇలా తన అభిమానాన్ని చాటుకున్నాడు.



## పాడవుతాయన్న భయం లేదిక..!

వేసవి రాగానే తెలుగులోగిళ్లలో సందడి మొదలవుతుంది. పచ్చళ్లు పెట్టాలి, కారం కొట్టించాలి,



వడియాలు అద్దాలి అంటూ ఎంత హడావుడో. ఊరూవాడా కలిసి దీన్నో సంబరంలానే చేస్తారు. ఉదయాన్నే లేచి, పరిసరాలు శుభ్రం చేసుకుని తదుపరి పనులకు తయారవుతారు. మూడు నాలుగు గంటల సమయాన్ని వెచ్చించి మిరపకాయలు ఆరబెట్టడం దగ్గర్నుంచీ, వడియాలు పెట్టడం వరకూ అంతా పూర్తిచేస్తారు. కిందకి వెళ్లి వచ్చేలోపే పక్షులన్నీ చుట్టూ చేరి వాటిని పాడుచేస్తూ ఉంటాయి. మీకూ ఇలాంటి అనుభవాలు ఎదురయ్యాయా. అయితే ఈ గ్యాడ్జెట్లను ఉపయోగించి చూడండి. మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

**ఆరబెట్టడం సులువిక...**

మిరపకాయలు, మసాలాలు, పప్పులు, బియ్యం వంటివి ఎండలో ఆరబెడుతుంటాం కదా! వాటికి కాపలాగా



ఎవ్వరూ లేకపోతే నిమిషాల్లో చిమ్మేసి చిందరవందర చేస్తాయి పక్షులు. అలాకాకూడదంటే ఈ సన్ డ్రైయింగ్ షీట్లను వాడి చూడండి. ఇదో జిప్ లాక్ కవర్ షీట్. కింద కాటన్ వస్త్రంతో ఒక పొర ఉంటుంది. పైన నెట్ ఉంటుంది. మనం ఆరబెట్టాలనుకునే వాటిని ఇందులో వేసి సమాంతరంగా పరిచి, జిప్ వేస్తే సరి. చీమలు, ఈగలు లోపలికి వెళ్లలేవు. దుమ్మూధూళీ చేరే అవకాశాలూ తక్కువే కింద కాటన్ వస్త్రం ఉంటుంది కాబట్టి తేమ పేరుకుపోదు. గాలి బాగా తగులుతుంది కాబట్టి బూజు పట్టే అవకాశాలూ తక్కువే

**వరండాలోనే వడియాలు పెట్టాలంటే...**

డాబామెట్లు ఎక్కి దిగలేని వాళ్లు, ఫ్యాన్ కిందో, వరండాలోనో వడియాల్ని పెడుతుంటారు. దీనివల్ల కింద అచ్చులు, జిగురు పేరుకుపోతుంటాయి. కొన్నిసార్లు తేమ ఎక్కువై వడియాలు తీసేటప్పుడు విరిగిపోతుంటాయి కూడా. అలాకాకూడదంటే ఈ ‘ఫుడ్ గ్రేడ్ డ్రైయింగ్ షీట్ల‘ను వాడి చూడండి. వీటిని 500 జీఎస్ఎమ్ ఫుడ్ గ్రేడ్ పాలిథిన్తో తయారుచేస్తున్నారు. దాంతో వేడిని తట్టుకోగలవు. వడియాలు వేగంగా ఎండుతాయి. పని అయ్యాక నీళ్లతో కడిగి శుభ్రం చేసుకుంటే సరి. ఎన్నిసార్లైనా వాడుకోవచ్చు.




**ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా...**

పక్షులు నెట్లను చీల్చి మరీ వస్తువులను చిందరవందర చేస్తుంటాయి. రెట్టలు వేసి పదార్థాల్ని పాడుచేస్తాయి. అలాంటప్పుడు ఈ అల్ట్రాసోనిక్ బర్డ్ రెపెల్లెంట్ సిస్టమ్‘ను వాడితే సరి. ఇవి పక్షులకు ఏ మాత్రం హాని చేయకుండా వాటికి ఇష్టం లేని 1500 రకాల ధ్వనుల్ని వినిపిస్తాయి. దాంతో పక్షులు పదార్థాల చుట్టూ చేరవు. పొలాల్లో, పెద్ద పెద్ద ఫ్యాక్టరీల్లో ఇలాంటి టెక్నాలజీని వాడుతున్నారు. ఇప్పుడు వీటిల్లో ఇంటి అవసరాలకు ఉపయోగపడే పరికరాల్ని తీసుకువస్తున్నారు. వీటిల్లో కొన్ని బ్యాటరీతో పనిచేస్తే, కొన్ని కరెంటుతో నడుస్తున్నాయి.




## తియ్యటి పుచ్చకాయను ఎలా గుర్తించాలో తెలుసా..?

పుచ్చకాయ కొనేటప్పుడు గమనించాల్సిన అతి ముఖ్యమైన గుర్తు దాని మీద ఉండే మచ్చ. ప్రతి పుచ్చకాయ నేల మీద పడుకుని పెరుగుతుంది. నేలకు తగిలే భాగం ఎండ



తగలక తెల్లగా లేదా పసుపు రంగులో ఉంటుంది.ఆ మచ్చ ముదురు పసుపు లేదా బంగారు రంగులో ఉంటే అది చెట్టు మీద పూర్తిస్థాయిలో పండిందని, చాలా తియ్యగా ఉంటుందని అర్థం. మచ్చ తెల్లగా ఉంటే అది ఇంకా పచ్చిగా ఉన్నప్పుడే కోసేశారని అర్థం. అలాంటి కాయలు అస్సలు తియ్యగా ఉండవు. పుచ్చకాయ తొక్క పైన అప్పుడప్పుడు గోధుమ రంగులో సాలీడు గూడులాంటి మచ్చలు కనిపిస్తాయి. చాలామంది ఇవి చూసి కాయ పాడైందేమో అనుకుంటారు. కానీ అసలు రహస్యం ఏంటంటే.. ఆ పుచ్చకాయ పువ్వుగా ఉన్నప్పుడు తేనెటీగలు ఎన్ని ఎక్కువ సార్లు పరాగసంపర్కం చేస్తే, ఆ కాయకు అన్ని ఎక్కువ మచ్చలు వస్తాయి. ఈ మచ్చలు ఎక్కువగా ఉన్న కాయలు చాలా తియ్యగా ఉంటాయి.


ఎండిపోయి ఉంటేనే సహజంగా పండినట్లు పుచ్చకాయను వేళ్లతో తట్టినప్పుడు వచ్చే శబ్దం దాని లోపలి స్థితిని చెబుతుంది. కాయను కొట్టినప్పుడు డబ్ డబ్ అని డొల్లగా శబ్దం వస్తే అది బాగా పండినట్లు. శబ్దం గట్టిగా లేదా మందంగా వస్తే అది ఇంకా పచ్చిగా ఉందని లేదా లోపల గట్టిగా ఉందని అర్థం.



తొక్క నిగనిగలాడుతూ మెరిసిపోతుంటే అది ఇంకా పండలేదని అర్థం. బాగా పండిన కాయ తొక్క కొంచెం డల్‌గా ఉంటుంది. పుచ్చకాయ కాండం లేదా తొడిమ పచ్చగా ఉంటే అది పండక ముందే కోసినట్లు. అది పూర్తిగా ఎండిపోయి ఉంటేనే సహజంగా పండినట్లు లెక్క. అదే సైజులో ఉన్న రెండు కాయలను తీసుకుని చూస్తే, ఏది ఎక్కువ బరువుగా ఉందో దాన్నే ఎంచుకోండి. బరువు ఎక్కువగా ఉందంటే అందులో చక్కెర శాతం, రసం నిండుగా ఉన్నాయని అర్థం.

## క్లిప్పులన్నీ ఒకేచోట...

అలిగేటర్స్, బౌ, ఫ్లవర్, స్టోన్, స్నాప్, క్లావ్ అంటూ ఆడవాళ్ల కేశాలంకరణకు ఎన్ని క్లిప్పులో... ఉన్నవి చాలవనీ మార్కెట్లోకి వచ్చిన రకాలన్నింటి మీదా మనసు పారేసుకుంటుంటాం. కొనడం వరకూ ఓకే కానీ... వాటిని భద్రపరచడమే ఓ పెద్ద సమస్య. ఒకరోజు పెట్టుకున్నవి... ఇంకోరోజుకి కనపడవు. ఈ క్లిప్స్ ఆర్గనైజర్ని ఉపయోగించి చూడండి. అన్నింటినీ ఒకేచోట దాచుకోవచ్చు. వీటివల్ల డ్రెస్సింగ్ టేబుల్కి ఓ కొత్త కళ వస్తుంది...



మెట్రో ఈవినింగ్ సినిమా

# ఏకకాలంలో పట్టాలెక్కనున్న క్రేజీ ప్రాజెక్టులు



వరుస విజయాలే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రయాణంలో విజయ్ మరిన్ని కొత్త ప్రాజెక్టులను కూడా లైన్‌లో పెడుతున్నాడు. 'హాయ్ నాన్న' చిత్రంతో మెప్పించిన దర్శకుడు శౌర్యువ్ మరియు ప్రముఖ దర్శకుడు విక్రమ్ కె. కుమార్‌ల ప్రాజెక్టులను కూడా త్వరలోనే ఏకకాలంలో ప్రారంభించేందుకు విజయ్ వ్యూహరచన చేస్తున్నాడు. ఇలా ఒకేసారి పలు సినిమాలను పట్టాలెక్కించడం ద్వారా ఏడాదికి కనీసం రెండు నుండి మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేలా ఆయన తన కెరీర్‌ను ప్లాన్ చేసుకుంటున్నాడు. ఈ వేగం చూస్తుంటే రాబోయే రోజుల్లో బాక్సాఫీస్ వద్ద విజయ్ హవా మరింత పెరిగేలా కనిపిస్తోంది.

# టాప్ టెన్ లో ఉంటావులే

మంగ లేకపోతే తిరుపతి వదిలివెళ్లే ప్రసక్తే లేదు అంటున్నాడు శ్రీను. ఎంతగానో ప్రేమించిన మంగ తనది కాదు అని తెలిసిన క్షణం శ్రీను ఏ నిర్ణయం తీసుకున్నాడో తెలియాలంటే శ్రీనివాస మంగాపురంc చూడాల్సిందే. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేశ్ బాబు సోదరుడి కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిది. రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ కథానాయిక. మోహన్ బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి. అశ్వనీదత్ సమర్పణలో.... చందమామ కథలు పిక్చర్స్ పతాకంపై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా టీజర్ని ప్రముఖ కథానాయకుడు మహేశ్ బాబు సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. cఈ క్షణం ఇప్పటికిప్పుడు నీకేమనిపిస్తుంది... నేనస్సలు నీ ఫ్రెండ్ లిస్టో ఉన్నానా? అంటూ కథానాయకుడు అడగ్గా, టాప్ టెన్లో ఉంటావులే... అంటూ కథానాయిక ఇచ్చే సమాధానంతో టీజర్ మొదలవుతుంది. శ్రీను, మంగా అనే యువ జంట చుట్టూ అల్లుకున్న కథతో ఈ చిత్రం రూపొందుతున్నట్టు తెలుస్తోంది. అందమైన జంట, ఆకట్టుకునే ప్రేమకథ, హత్తుకునే భావోద్వేగాలు, అత్యున్నత నిర్మాణ విలువలతో తెరకెక్కుతోన్న చిత్రమిది. తిరుపతి నేపథ్యం సినిమాకి మరింత కొత్తదనాన్ని తీసుకొచ్చిందని సినీవర్గాలు చెప్పాయి. ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాష్ కుమార్, ఛాయాగ్రహణం: జయకృష్ణ. కూర్పు: మాధవ్ కుమార్ గుళ్లపాటి, ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్







# సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ 'పంజా' రీ రిలీజ్!

బర్త్ డే కానుకగా సెప్టెంబర్ 2న విడుదల

ప్రతి ఏటా సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజున ఆయన పాత సినిమాలను రీ-రిలీజ్ చేయడం ఒక ఆనవాయితీగా మారింది. ఈ క్రమంలోనే 2026 సెప్టెంబర్ 2న 'పంజా' చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు టాలీవుడ్ సమాచారం. ఈ చిత్రంలోని పవన్ కళ్యాణ్ స్టైలిష్ లుక్, యువన్ శంకర్ రాజా మ్యూజిక్ మరియు సినిమాటోగ్రఫీ ఇప్పటికీ ట్రెండీగా అనిపిస్తాయి.

'ఖలేజా', 'ఆరెంజ్' బాటలో 'పంజా'?

గతంలో మహేష్ బాబు 'ఖలేజా', రామ్ చరణ్ 'ఆరెంజ్' వంటి చిత్రాలు విడుదల సమయంలో డిజాస్టర్లుగా నిలిచినప్పటికీ, రీ-రిలీజ్‌లో మాత్రం రికార్డు స్థాయి వసూళ్లను సాధించాయి. జెన్ జీ ఆడియన్స్‌లో ఈ సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఉంది. అదే బాటలో ఇప్పుడు 'పంజా' కూడా సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని అభిమానులు బలంగా నమ్ముతున్నారు. శోభు యార్లగడ్డ, నీలిమ తిరుమలశెట్టి నిర్మించిన ఈ చిత్రంపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# మాళవికా నాయర్.. వస్తోంది బైకర్



అందానికన్నా అభినయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చే హీరోయిన్లలో మాళవికా నాయర్ ఒకరు. సెలెక్టివ్గా సినిమాలు చేసే ఆమె బైకర్‌తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. శర్వానంద్ హీరోగా అభిలాష్రెడ్డి తెరకెక్కించిన ఈ సినిమా ఏప్రిల్ 3న విడుదల కానుంది. మరి, ఈ బైకర్ బ్యూటీ గురించి కొన్ని సంగతులు తెలుసుకుందామా..

దిల్లీలో పుట్టినప్పటికీ తండ్రి వృత్తి రీత్యా ఆమె బాల్యం కేరళలో గడిచింది. విద్యాభ్యాసమంతా దిల్లీలో సాగింది.

మల్లి, అమ్ము.. మాళవికా నాయర్ ముద్దు పేర్లు. చదువులోనే కాదు, ఆటల్లోనూ చురుకే. స్కూల్ డేస్లో డ్యాన్స్, డ్రాయింగ్ శిక్షణ తీసుకుంది. సైన్స్ బాగా ఇష్టం. అందుకే అప్పట్లో ఆస్ట్రోనాట్ కావాలని అనుకుంది.

విద్యార్థిగా ఉన్నప్పుడే మోడలింగ్ చేసింది. కొన్ని యాడ్స్లోనూ నటించింది. అలా సినిమాల్లో బాలనటిగా ఛాన్స్ అందుకుంది. బ్లాక్ బటర్ఫ్లైలాంటి మలయాళం చిత్రాల్లో నటించి.. ఎవడే సుబ్రహ్మణ్యం తో హీరోయిన్గా టాలీవుడ్కు పరిచయమైంది.



# ధనుష్ సినిమాలో 'ధురంధర్' ఫేమ్ సారా అర్జున్

'కర' సినిమాతో పాటు, ధనుష్ టాలెంటెడ్ డైరెక్టర్ తమిళరాసన్ పచ్చముత్తు దర్శకత్వంలో ఒక కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సినిమా కాస్టింగ్ విషయంలో తాజాగా ఒక కీలక మార్పు జరిగినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో కథానాయికగా మొదట కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్‌ను ఎంపిక చేశారు. అయితే, ఇతర సినిమాలతో బిజీగా ఉన్న ఆమె డేట్స్ సర్దుబాటు చేయలేకపోవడంతో ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నట్లు టాక్.

హీరోయిన్‌గా సారా అర్జున్?

రుక్మిణీ వసంత్ స్థానంలో ప్రస్తుతం 'ధురంధర్' ఫేమ్ సారా అర్జున్‌ను చిత్ర యూనిట్ సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. బాల నటిగా ఎన్నో సినిమాల్లో మెప్పించిన సారా, ఇప్పుడు హీరోయిన్‌గా ధనుష్ సరసన మెరిసేందుకు సిద్ధమవుతోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉన్నప్పటికీ, ధనుష్ అభిమానులు మాత్రం ఈ క్రేజీ కాంబినేషన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 'శ్రీనివాస మంగాపురం' టీజర్




'ఆర్ ఎక్స్ 100', 'మంగళవారం' వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. టీజర్ చూస్తుంటే, ప్యూర్ లవ్ స్టోరీతో పాటు పక్కా యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ సినిమా ఉండబోతోందని స్పష్టమవుతోంది."నేను అసలు నీ ఫ్రెండ్ లిస్టులో ఉంటానా?", "మంగ లేకపోతే తిరుపతి నుంచి వెళ్లే ప్రసక్తే లేదు" వంటి డైలాగ్స్ సినిమాలోని లవ్ ట్రాక్ ఎంత గాఢంగా ఉంటుందో చెబుతున్నాయి.తొలి సినిమా అయినప్పటికీ జయకృష్ణ తన లుక్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు.

ఇక ఈ మూవీలో వెంకటరామప్ప నాయుడు అనే పవర్ ఫుల్ పాత్రలో సీనియర్ స్టార్ హీరో మోహన్ బాబు నటిస్తున్నారు. ఈ టీజర్ చివర్లో మోహన్ బాబు ఎంట్రీ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. మొత్తానికి టీజర్ చాలా ఉత్కంఠభరితంగా సాగింది. చూస్తుంటే తొలి సినిమాతోనే జయకృష్ణ బ్లాక్ బస్టర్ కొట్టేట్టు కనిపిస్తున్నాడు.

# వరుణ్ తేజ్ కాలికి సర్జరీ

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన కొత్త సినిమా కోసం చేస్తున్న నిరంతర శ్రమ వల్ల చిన్న ప్రమాదానికి గురయ్యారు. తన సోదరి నిహారిక కొణిదెల నిర్మిస్తున్న 'బరి' సినిమా ప్రాక్టీస్ సెషన్‌లో ఆయన కాలికి గాయమైంది.

వాలీబాల్ క్రీడ నేపథ్యంలో సాగే 'బరి' సినిమా కోసం వరుణ్ తేజ్ గత కొన్ని వారాలుగా కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు. వాలీబాల్ ప్లేయర్‌గా స్క్రీన్‌పై సహజంగా కనిపించడం కోసం ఆయన ప్రొఫెషనల్ కోచ్‌ల పర్యవేక్షణలో ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ప్రాక్టీస్ చేస్తుండగా ఆయన కాలికి స్వల్ప గాయమైంది. అయితే ఈ ప్రాక్టీస్ సెషన్‌లో అనుకోకుండా ఆయన కాలికి స్వల్ప గాయమైంది. మొదట ఇది సాధారణ గాయమే అని భావించినప్పటికీ, వైద్యుల సూచన మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు.

ఈ గాయం కారణంగా హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో మంగళవారం వరుణ్ తేజ్‌కు ఒక చిన్న సర్జరీ నిర్వహించారు. సర్జరీ విజయవంతంగా పూర్తయిందని, ఆయన ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారని వైద్య వర్గాలు వెల్లడించాయి. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కేవలం కొద్దిరోజుల విశ్రాంతి తర్వాత ఆయన తిరిగి మామూలు స్థితికి చేరుకుంటారని సమాచారం. శస్త్రచికిత్స అనంతరం వరుణ్ ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. త్వరలోనే ఆయన డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది.

# అందుకే త్రిషను ఎంపిక చేశా ఆర్జే బాలాజీ



నటుడిగా ప్రేక్షకులకు వినోదం పంచిన ఆర్జే బాలాజీ దర్శకుడిగానూ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. మూకుతి అమ్మన్ (అమ్మోరు తల్లి), వీట్ల విశేషం తర్వాత ఆయన తెరకెక్కించిన చిత్రం కరుప్పు తెలుగు టైటిల్ వీరభద్రుడు సూర్య హీరోగా నటించిన ఈ సినిమా మే 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బాలాజీ.. ఈ మూవీ హీరోయిన్, సంగీత దర్శకుడి ఎంపిక గురించి ప్రత్యేకంగా మాట్లాడారు.

నేను గతంలో త్రిషతో ఓ సినిమా చేయాలని అనుకున్నా. కానీ, అది సాధ్యపడలేదు. అందుకే కరుప్పు కోసం సంప్రదించా. స్క్రిప్ట్ వినగానే ఆమెకు బాగా నచ్చడమే కాక, కథానాయిక పాత్రనూ ఇష్టపడటంతో నటించేందుకు ఆమె అంగీకరించారు. తన క్యారెక్టర్కు సంబంధించిన షూటింగ్ పూర్తయినా.. మాతో కలిసి సెటు వచ్చేవారు. ఆరు తర్వాత 22 ఏళ్లకు మళ్లీ సూర్య- త్రిష కలిసి ఈ మూవీలో నటించారు అని పేర్కొన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ గురించి మాట్లాడుతూ.. మూకుతి అమ్మన్ విడుదలయ్యాక నేను, ఏఆర్ రెహమాన్ మీట్ అయ్యాం. ఆ సమయంలోనే మేం కలిసి వర్క్ చేయాలని అనుకున్నాం. కొన్నాళ్ల విరామం తర్వాత కరుప్పు కోసం ఆయన్ను కలిశా. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సినిమాకి పని చేయలేకపోయారు. ఈ చిత్రానికి నేను పూర్తిస్థాయిలో వర్క్ చేయగలనని అనుకోవడం లేదు. పైగా సినిమా షూటింగ్ మొదలైంది. ఇప్పుడేం చేద్దాం అని ఆయన అంటుంటే నాకు బాధ కలిగింది. అప్పటికే ఓ పాట అత్యవసరం కావడంతో.. సాయి అభ్యంకర్ను తీసుకున్నా" అని తెలిపారు.





Published, Printed, Edited and Owned by **DEVARAKONDA KALIDAS** Printed at DK Publications, 2-3-691/1/A, CPL Main Road, Amberpet, Hyderabad and Published at D.No.1-9-628/4, J.P.Residency, Vidyangar, Hyderabad - 44, **Editor: D.Kalidas, RNI.NO.68319/98, Post Regd.No. HSE/953/2014-16** Phone: 99126 14007, 040-27421007